ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 19 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 46 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఫోన్ ట్యాపింగ్ కేసులో పురోగతి

**సిట్ బృందానికి కీలక హార్డ్ డిస్కులు లభ్యం**



హైదరాబాద్,జూన్18: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసు దర్యాప్తులో సంచలన ఆధారాలు బయటకొస్తున్నాయి. ఇప్పటికే పలు ఆధారాలు సేకరించిన సిట్ బృందానికి మరో కీలక హార్ట్ డిస్కులు లభించాయి. ఎస్ఐబీకి టెక్నాలజీ అందించిన ఇన్నోవేషన్ ల్యాబ్‌లో హార్డ్ డిస్కులు సీజ్ చేశారు. ఇందులో మూడు

మిగతా 2లో..

## ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

**రూ.133.50 కోట్లు విడుదలకు సమ్మతి**
**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**



హైదరాబాద్,జూన్18: రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ,వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మిగతా 2లో..

# ఐటీఐలలో ఇక.. ఆధునిక శిక్షణ

## ఐటిఐలను ఐటిసిలుగా మార్పు

- టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్ల ఒప్పందం
- విద్యార్థుల్లో ఆధునిక నైపుణ్యాలను కల్పించే లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- మల్లేపల్లి ఐటిఐ అధునీకరణ కేంద్రానికి శంకుస్థాపన

హైదరాబాద్,జూన్18: ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు.

మిగతా 2లో..



## ఏ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,జూన్18: వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న

మిగతా 2లో..

## టీజీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్18: తెలంగాణలో పీజీ కోర్సులకు సంబంధించి నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. జేఎన్టీయులో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఛైర్మన్ లింబాద్రి తదితరులు పీజీఈసెట్ ఫలితాలను విడుదల చేశారు. కాగా జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పీజీఈసెట్ పరీక్షలను నిర్వహించారు. పరీక్ష నిర్వహించిన 4 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం విశేషం. ఈ ప్రవేశ పరీక్షకు తెలంగాణ వ్యాప్తంగా 20,626 మంది విద్యార్థులు హాజరయ్యారు.



## కెసిఆర్, రేవంత్, బండిలపై పెండింగ్ కేసులు

**ఉపసంహరించుకోవాలన్న ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్**

హైదరాబాద్,జూన్18: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ లపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి వచ్చింది. కేసీఆర్, బండి సంజయ్‌లతో పాటు రేవంత్ రెడ్డిపై సైతం నమోదైన చిన్న చిన్న కేసులను ఉపసంహరించుకోవాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ సీఎంకు లేఖ

మిగతా 2లో..

## పలు ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులు

**భద్రత కట్టుదిట్టంచేసిన పోలీసులు**

న్యూఢిల్లీ,జూన్18: దేశంలో మరోసారి బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ కలకలం సృష్టించాయి. బీహార్‌లోని పాట్నా విమానాశ్రయ అధికారులకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్‌లు అందడంతో మంగళవారం ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో భయాందోళన నెలకొంది.

మిగతా 2లో..



## సిఎంతో కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ సిఇవో భేటీ

హైదరాబాద్,జూన్18: సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కుష్‌మన్ అండ్ వేక్ ఫీల్డ్ సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మ్యాథ్యూ భౌ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించినట్లు సమాచారం,. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ప్రోత్సాహానికి పెద్దపీట వేస్తున్నదని చెప్పారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 20వేల కోట్ల పిఎం కిసాన్ సమ్మాన్

- హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు
- మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
- గంగామాత దత్తతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుదలచేసిన ప్రధాని మోడీ





వారణాసి,జూన్18: గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు.

మిగతా 12లో..

## ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంతో 2,600కోట్ల నష్టం

- విద్యుత్‌శాఖ మాజీ అధికారి రఘు వెల్లడి
- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- తప్పులను సమర్థించుకుంటున్న కేసీఆర్
- విద్యుత్ కొనుగోళ్లో అక్రమాలను సమర్థించుకునే యత్నం
- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఎదుట కోదండరామ్ వివరణ



హైదరాబాద్,జూన్18: చత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాల వల్ల 2,600 కోట్ల రూపాయల నష్టం జరిగిందని విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు తెలిపారు. మంగళవారం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు చెప్పారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలపై తమ వద్ద ఉన్న సమచారాన్ని కూడా అందించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో

మిగతా 12లో..

# కేసీఆర్‌పై, బిఆర్‌ఎస్‌పై బురదజల్లే యత్నం

- విచారణల పేరుతో పాలన పక్కదారి
- కేసీఆర్‌ను అరెస్ట్ చేయించే తొందరలో బిజెపి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,జూన్18: గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లాలన్న స్వార్థ రాజకీయంతో విచారణ కమిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. పాలన పక్కన పెట్టి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నాలుగు అంశాల్లో ఎక్కడా చిన్న తప్పు లేదని, ఒక్క రూపాయి కూడా నష్టం జరగలేదని అర్థమైందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్‌తో మీడియా సమావేశం పెట్టించి గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలు చెప్పించారని

మిగతా స్టేట్ రౌండప్ లో






## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం మరో పోరాటానికి సిద్ధం కండి


- ప్రపంచంలోనే టీజేఎఫ్‌ది ఒక చరిత్ర..
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
- పలు కీలకాంశాలపై సుదీర్ఘ చర్చ
- భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు

ఖమ్మం జూన్ 18 ప్రజా జ్యోతి. దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం, అక్రిడిటేషన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఫండ్, జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధన కోసం జర్నలిస్టులు మరో వీరోచిత పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఖమ్మంలోని డిపిఆర్‌సి భవనంలో ఘనంగా జరిగింది. ఉమ్మడి ఖమ్మం, భద్రాది జిల్లాల నుండి వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టుల సమావేశానికి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారి, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల కళ్యాణ్ చక్రవర్తి

మిగతా 12లో..

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

**మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్**



న్యూఢిల్లీ,జూన్18: దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్ (లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మిగతా 12లో..

## విద్య ద్వారానే సమాజంలో మనిషికి గౌరవం గుర్తింపు

మందమర్రి , జూన్ 18(ప్రజాజ్యోతి) :
విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి (డిఆర్డిఏ)ఎస్. కిషన్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.



ముందుగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డం కాదని విద్యను మధ్యలో అపినవారు కూడా ఓపెన్ గా టెన్త్,ఇంటర్,డిగ్రీ లు చదువుకోవాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈసందర్భంగా శిక్షకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ డి.అర్.పి బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పోటీలు

మందమర్రి , జూన్ 18(ప్రజాజ్యోతి) :
మందమర్రి సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు అట్టహాసంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర బాషా, సంస్కృతి శాఖ మన నృత్య, కళాకారుల అసోసియేషన్ %ఒ% టాలెంట్ డాన్స్ అకాడమీ సంయుక్తంగా



ఏర్పాటు చేసిన ఈ వేడుకకు పలు ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు భారీగా హాజరయ్యారు. శాస్త్రీయ, జాన పద, సినిమా పాటల నృత్యాలతో అలరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎం డీ పిల్లి రవి, గుడ్ల రమేష్ పోటీలకు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నృత్య కళాకారులకు కొదువలేదని, సినిమా రంగాల్లో రాణించే సత్తా ఉందన్నారు. ఇలాంటి వేదికలతో యువత ప్రతిభ బయటకు రావడంతో పాటు గుర్తింపు పొందుతారన్నారు. అధ్యక్షుడు సునార్కర్. రాంబాబు ఏర్పాటు చేసిన శాస్త్రీయ మెగా ఛాంపియన్ షిప్ పోటీలో జగిత్యాల జిల్లా, మంచిర్యాల జిల్లాలకు చెందిన కళాకారులుపోటీ పడగా గెలుపొందిన శివాని గ్రూప్ కు అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్ , గుడ్ల రమేష్ లు ఛాంపియన్ షిప్ అందజేశారు. పోటీలో గెలుపొందిన కళాకారులుబహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నృత్య, కళాకారుల అసోసియేషన్, టాలెంట్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, గ్రాండ్ మాస్టర్ జూపక గోపి, సీనియర్ మాస్టర్ ఉప్పులేటి నరేష్, అడ్లూరి లక్ష్మణ్, రమేష్, వసుధ, అర్చన, వనిత, శివాని తదితరులు మాస్టర్లు వివిధ జిల్లాల నుండి 300 మంది నిజామాబాద్, జగిత్యాల, కాగజనగర్ ప్రాంతలనుండి కళాకారులు విచ్చేసినటువంటి కళాకారులు కళాభిమానులు కళాపోషకులు పాల్గొన్నారు.

## అధికార బలంతో అక్రమ కేసులా..?

**- నియోజకవర్గంలో ప్రశ్నించే గొంతులను కాంగ్రెస్ నొక్కేసే కుట్ర**
**- బీఆర్ఎస్ నాయకుడిపై కేసు నమోదు చేయడంపై మండిపడ్డ ఎంపీపీ సురేఖ**

ప్రజాజ్యోతి జూన్ 18(చెన్నూరు)
బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ పై కేసు నమోదు చేయడాన్ని కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ, బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో దళితులపై, ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో అక్రమంగా కేసులు నమోదు చేస్తూ, ప్రశ్నించే గొంతులను నొక్కేసే కుట్ర చేస్తుందని ఓ ప్రకటన ద్వారా వారు మండిపడ్డారు. భీమారం సమీపంలో గల జోడు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం



వహిస్తున్న ఎమ్మెల్యే అలసత్వాన్ని ప్రశ్నించినందుకే ఎమ్మెల్యే వివేక్ డైరెక్షన్ లో దళిత నాయకుడైన రాజ్ కుమార్ పై అక్రమ కేసును బనాయించారని వారు ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు బణాయించినా దళితులు భయపడే ప్రశక్తి లేదని, ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వ నిర్లక్ష్య దోరని పట్ల ఎల్లప్పుడూ ప్రశ్నిస్తూనే ఉంటామని వారు స్పష్టం చేశారు. దళితులపై మాత్రమే కాకుండా అగ్రవర్ణ కులాల నాయకులపై భీమారం ఎస్సై కేసులు నమోదు చేయాలని, దళితులపై మరోమారు కేసులు నమోదు చేసేముందు ఆలోచించాలని, ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ తన అసలత్వాన్ని వీడి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం మాని, జోడు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని వారు సూచించారు.

## పేదలకు ఇంటి స్థలాలు పంపిణి చేయాలి

మంచిర్యాల(దండేపల్లి ),జూన్ 18(ప్రజాజ్యోతి ): పేదలకు ఇంటి స్థలం పంపిణి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని సిపిఐ నాయకులు పెరిక రాజేష్ అన్నారు. మంగళవారం దండేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మెర్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సిపిఐ నాయకులు రాజేష్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలలను పంపిణి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు కాంగ్రెస్ ఆరు గ్యారింటిల్లో మహిళలకు చేయుట పథకం మిగిలిన పథకాలని హమాలు చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో భూమన్న, లక్ష్మణ్ సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నులిపురుగుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ( ప్రజా జ్యోతి ) జూన్ 18, 2024:
నులిపురుగుల నియంత్రణపై జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా ॥ ఎస్. అనితతో కలిసి ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులు, కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నియంత్రణలో భాగంగా ఈ నెల 20వ తేదీన జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో, గ్రామాలలో 1 సం ॥ నుండి 19 సం॥ల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించాలని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 1 వేయి 143 మంది పిల్లలు ఉన్నారని, ఈ నెల 20వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, ఆ రోజు మాత్రలు అందని వారికి ఈ నెల 27న మాప్ అప్ రౌండ్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసటతో ఉంటారని, శారీరక, మానసిక



అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని, నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలను అందించాలని తెలిపారు. చిన్నపిల్లలకు మాత్రలను పొడిచేసి నీటిలో కలిపి త్రాగించాలని, భోజనం చేసిన అనంతరం ప్రతి మాత్రను చప్పరించి తినే విధంగా చూడాలని తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణ కోసం బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన చేయకూడదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మల విసర్జనకు మరుగుదొడ్లను వినియోగించాలని, భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రపర్చుకోవాలని, పండ్లను, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, ఆహారాన్ని కప్పి ఉంచాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని, పిల్లలను గోర్లను శుభ్రంగా ఉంచుకునేలా చేయాలని తెలిపారు. మాత్ర వేసిన తరువాత పిల్లలో వికారం, స్వల్ప కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం వంటి లక్షణాలు రావచ్చని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అత్యవసర పరిస్థితులలో సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఉదయం ప్రార్థన సమయంలో ఆల్బెండజోల్ మాత్రలు, నులిపురుగుల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేయాలని, మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఐ.సి.డి.ఎస్. అధికారులు సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల పరిధిలోని పిల్లలకు మాత్రల పంపిణీతో పాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ, ఐ.కె.పి., విద్య, పంచాయతీ శాఖల అధికారులు, 108 అత్యవసర సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్నపిల్లల వైద్యుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా ॥ ఫయాజ్, డా ॥ నీరజ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఓ. ప్రశాంతి, సబ్-యూనిట్ అధికారులు నాందేవ్, సత్యనారాయణ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు

### అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు
### క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు
### భూగర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి
### కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే
### సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి ఎన్ బలరామ్

రామకృష్ణాపూర్, జూన్ 18, (ప్రజాజ్యోతి):
సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని దీనిపై ఆయా



ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లంచ్ బ్రేక్ లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు.గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి, తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు.

**కార్పొరేట్ లో 32 మంది ఆలస్యంగా..**

సంస్థ ఛైర్మన్ ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేయడం జరుగుతుందని సీఎండీ స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# నీట్ పై న్యాయ విచారణ జరపాలి

నిర్మల్ జూన్ 18 ( ప్రజా జ్యోతి )
సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం రోజు ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరై అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు జరిగాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా, కేంద్రంలో



మోడీ నేతృత్వంలోని ఎన్డిఎ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు.నీట్ పై న్యాయ విచారణ జరపాలని ,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జూన్ 20న రాష్ట్ర వ్యాపిత ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కొన్ని రోజులుగా నీట్ స్కాంపై అభ్యర్థులు గగ్గోలు పెట్టడంతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించినా పట్టించుకోని ప్రభుత్వం, చివరికి సుప్రీం కోర్టు కేంద్రానికి, నీట్‌ను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ)లకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రెండు చోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని అంగీకరించిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేతప్ప కుంభకోణంపై విచారణ జరిపిస్తామనికాని, అభ్యర్థులకు ఏవిధమైన న్యాయం చేస్తామనికాని తెలపలేదు. నీట్‌లో అక్రమాలు అవేవో సాధారణంగా చోటు చేసుకున్న చిన్న తప్పులన్నట్లు పేర్కొన్నారు తప్ప కించిత్తు పశ్చాత్తాపం వ్యక్తీకరించలేదు. మంత్రి నుంచి ఇన్నాళ్లకు వెలువడిన పేలవమైన స్పందనబట్టి నీట్ స్కాంను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కేందుకు తయారుగా ఉందని అర్థమవుతుంది.
నీట్‌లో అవకతవకలే జరగలేదని కేంద్రం చెబుతూ వచ్చింది. బిజెపి ఏలుబడిలోని గుజరాత్‌లో అవకతకలు జరిగాయని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఒక్కసారిగా అక్రమాల పుట్ట పగిలినట్లయింది. ప్రైవేటు కోచింగ్ సెంటర్లు, ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేశారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ కూడా చేశారు. మరోవైపు ఎన్డిఎ పాలనలోని బీహార్‌లో ప్రత్యేకంగా సిట్‌ను వేసి దర్యాప్తు చేయిస్తున్నారు. ఇప్పటికి 13 మందిని అరెస్ట్ చేశారు. వారిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారూ ఉన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల కేంద్రంగా నీట్ స్కాం విస్తరించినట్లు అర్థమవుతోంది. గతంలో మధ్యప్రదేశ్‌లో శివ్‌రాజ్‌సింగ్ ప్రభుత్వంలో ఉద్యోగాల నియామకాల్లో జరిగిన వ్యాపం కుంభకోణం గుర్తుకొస్తోంది.
కాగా కోర్టుల్లో విచారణ సందర్భంగా వెల్లడవుతున్న 'నీట్' అక్రమాలు అందరినీ నివ్వెరపరుస్తున్నాయి. 67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయి. వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన అరుగురు ఉన్నారు. ఒఎంఆర్ షీట్లలో ఒక విధంగా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయి. అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయి. ఈ అక్రమాలు మచ్చుకు మాత్రమే. నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూడొచ్చు.
వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా ఒకే ఎంట్రన్స్ టెస్ట్ ఉండాలంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్‌ను 2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ప్రవేశపెట్టింది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో నీట్ సరైనది కాదని పలు రాష్ట్రాలు అభ్యంతరం పెట్టాయి. సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టమన్న ఆందోళనలు బలంగా వ్యక్తమయ్యాయి. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల దోపిడీకి అవకాశం ఇవ్వడమేనన్న విమర్శలూ వచ్చాయి. అయినా బిజెపి సర్కారు పెడచెవినపెట్టి తాను అనుకున్నది చేసింది. ఆచరణలో ఆ ఆందోళనలన్నీ నిజమయ్యాయి. ఎన్టిఎ పనితీరు లోపభూయిష్టంగా తయారైందని పేపర్‌లీక్, ఇతర అవకతవకలు, అక్రమాలు స్పష్టం చేస్తున్నాయి. మే 5న నిర్వహించిన నీట్ పరీక్షను 24 లక్షల మంది రాశారు. వారి భవిత అగమ్యగోచరం కావడం బాధాకరం. సుప్రీం, లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపిస్తేనే కుంభకోణం, దానితో సంబంధం ఉన్న వారి గుట్టు రట్టవుతుంది. కనీసం న్యాయస్థానం నియమించిన వారితోనైనా విచారణ జరిపిస్తే న్యాయం జరిగే వీలుంది. సిబిఐ అంటే, ఈ మధ్య కాలంలో ఆ సంస్థను మోడీ సర్కారు ఏ విధంగా ఆడిస్తున్నదీ చూస్తున్నాం. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా సర్వోన్నత న్యాయస్థానానికి నిజం చెప్పి సమగ్ర దర్యాప్తునకు ముందుకు రావడం బాధ్యత అనిపించుకుటుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్, తొడసం శంబు లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జిల్లా కేంద్రంలో చత్రపతి శివాజీ పట్టాభిషేకం వేడుకలు.

నిర్మల్ జూన్ 18 ( ప్రజా జ్యోతి )
ఛత్రపతి శివాజి పట్టాభిషేకం కార్యక్రమం కు 20 వ తేది గురువారం ఉదయం 9 గంటల 30 నిమిషములకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నీ



ఛత్రపతి శివాజి విగ్రహ కమిటి అధ్యక్షులు మెడిసెమ్మె రాజు, సభ్యులు గుమిడాల దత్తు, గన్ శ్యామ్ శంకర్ రావ్, డాక్టర్ కృష్ణం రాజు,శాంతిలాల్ పటేల్, వడ్లకొండ అలివేలు, అశోక్, విలాస్, సోలాపూర్ రాజేశ్వర్, రాఘవులు, రాంనాథ్ గౌడ్, అకోజీ కిషన్, మూర్తి ప్రభూ, నూకల సంతోష్, భూపతి రెడ్డి, వడ్ల కొండ వెంకటపతి లు కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ పట్టాభిషేక వేడుకలకు నిర్మల్ జిల్లాలోని ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## అంతరించిపోతున్న అడవుల పై అసలు నిజాలు బయట పెట్టిన యుగతులసి పార్టీ అభ్యర్థి వోటర్ కర్ సురేష్.

మావల జూన్ 18 (ప్రజాజ్యోతి )
అదిలాబాద్ నియోజకవర్గంలోని దుర్గా నగర్ ఫారెస్ట్ అధికారులు తమ చేతివటం చూపిస్తున్నారు, అవినీతి గత ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయలు హరితహారం స్కీం కింద నిధులు విడుదల చేస్తే ఆ మొక్కలు నాటకుండా ప్రభుత్వాలని కుమ్మక్కై కొన్ని కోట్ల రూపాయల నిధులను ఫారెస్ట్ అధికారులు దుర్వినియోగం చేస్తున్నారు, అక్రమంగా తరలిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు, ఇకనైనా ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వమైన దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.



## బజార్హత్నూరులో విజయోత్సవ అభినందన సభ ఎంపీ గోడం నగేష్ కు సన్మానం

బజార్హత్నూర్,( ప్రజా జ్యోతి) జూన్ 18/2024 ఆదిలాబాద్ జిల్లా,
బజార్హత్నూర్ మండల కేంద్రంలో,ఎంపీ గోడం నగేష్ కు, బిజెపి పార్టీ నాయకులు సన్మానించారు,ఎంపీగా గెలుపొందిన తర్వాత బజార్హత్నూర్ కు వచ్చారు, మండల కేంద్రంలో మంగళవారం ఎంపీ గోడం నగేష్ ను





బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సన్మానించారు, దీంతో బజార్హత్నూర్ మండల నాయకులు,అభినందన సభ ఏర్పాటు చేశారు, అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో,నాయకులు పో రెడ్డి శ్రీనివాస్,గజానంద్, నానం రమణ, అల్లికే గణేష్, కొత్త శంకర్,నందు,వినాయక్, చెట్ల నందు, పెరుగు సంతోష్, తడక శ్రీను, చెట్ల సుక్కు దేవ్,చెట్ల ఉత్తం, నాగనాథ్ సేట్, ఎట్టం రాములు, మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ చెరువు శిఖం భూములలో ఆక్రమణల ను తొలగించిన అధికారులు

నిర్మల్ జూన్ 18 ( ప్రజా జ్యోతి )
నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల చెరువు లోని సర్వే నంబర్ 321 లోని (మంచిర్యాల రోడ్డు) ప్రక్కనగల ఆక్రమణలను తొలగించిన అధికారులు, ఆక్రమణలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు పెట్టిన అధికారులు.



## నూతన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక

గద్వాల్ (ప్రజా జ్యోతి) జూన్ 18:
జోగుళాంబ గద్వాల జిల్లా నూతన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం జడ్పీ సమావేశ మందిరంలో ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడిగా మల్లికార్జున్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా నందన్ కుమార్,ఉపాధ్యక్షుడిగా రాఘవ బంగారు ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా కో అపరేటివ్ ఎన్నికల ఆధికారి



మహేష్,యాదగిరి అధ్వర్యంలో 8మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది.అందులో మల్లికార్జున్ గౌడ్,నందన్ కుమార్,రాఘవ బంగారు,లోకేష్ చారి,వెంకటేష్,లక్ష్మన్,నల్లన్న,గోకారి లు ఎకగ్రీవంగా ఎన్నిక్క కావడం జరిగింది.8మంది డైరెక్టర్ల నుండి అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షుడి పదవులకు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎర్పాడిన సొసైటీ సభ్యులు మాట్లడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన సమస్య ఇండ్ల సమస్య అని గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులు పోరాటం చేస్తున్న ఇప్పటికి సాధ్యం కాలేదని ఇప్పుడు ఈ హౌసింగ్ సొసైటీ అధ్వర్యంలో పోరాటం చేసి జర్నలిస్టుల ఇండ్ల కల నిరవెర్చుకుంటామని అలాగే జర్నలిస్టుల సమస్యల పట్ల ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తమాని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఎప్పటికీ నా గుండెల్లో ఉంటుంది

- ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం గొప్పగా భావిస్తున్నా
- బదిలీపై సూర్యాపేట జిల్లాకు కలెక్టర్ గా వెళు_న్న తేజస్ నందలాల్ పవార్ ఘనంగా వీడ్కోలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్18(ప్రజా జ్యోతి):
ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు రావడం, వనపర్తి జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన బదిలీపై సూర్యాపేట జిల్లాకు కలెక్టర్ గా వెళ్తున్న తేజస్ నందలాల్ పవార్ కు జిల్లా అధికారులు,యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అధికారులందరూ కలెక్టర్ తో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలని సభా వేదికగా పంచుకున్నారు.వీడ్కోలు



సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేసిన భావోద్వేగ ప్రసంగం అందరి దృష్టిని ఆకట్టుకుంది.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అత్యున్నత స్థాయి సేవలు అందించాలని సూచించారు. ప్రతి అధికారి నిత్యం ఎంత మందికి సేవ చేసాం.. ఇంకా ఎంత మందికి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వం ద్వారా ప్రజా సేవ చేసే అవకాశం పొందిన మనం ఎక్కడి నుంచి వచ్చాము, ఇంకా గమ్యాన్ని చేరుకునేందుకు ఎంత దూరం ప్రయాణించాలనే విషయాల్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనం తప్ప అతన్ని ఆదుకోవడానికి ఎవరూ లేరు అని భావించి సేవ చేయాలన్నారు.ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు వచ్చినందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాన్నారు.జిల్లా కలెక్టర్ గా వనపర్తికి వచ్చిన తర్వాత పరిపాలనలో ఇక్కడి అధికారులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు.వనపర్తి జిల్లా ప్రజలకు సేవ భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని తెలిపారు.భవిష్యత్తులో తాను ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా తన గుండెల్లో ఉంటుందని కంట తడి పెట్టుకున్నారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ దంపతులకు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, అదనపు ఎస్పీ రామదాసు, జడ్పీ సీఈఓ యాదయ్య, టీజీఓ అధ్యక్షులు సురేష్, టీఎన్జీఓ అధ్యక్షులు అశోక్, ట్రెసా అధ్యక్షులు మల్లిఖార్జున,అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):
ప్రజలపై అధిక భారం వేసిన మున్సిపాలిటీ చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలని..పాత పద్ధతిలోని చెత్త సేకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణలు మాట్లాడుతూ చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి టాక్స్ లో కట్టే పనుల్లోనే అన్నీ కలిపి ఉంటాయని అన్నారు.వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమని, గత సంవత్సరముగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని, గద్వాల కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వనపర్తి లో కూడా చేసి అవసరమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరించాలని నాయకులు తెలిపారు. ప్రజలకు క్షమాపణలు చెప్పకున్నా సరేగాని ఈ భారాన్ని తొలగించాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు చదువులమ్మ ఒడి అలంపూర్ కేజీబీవీ

## ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థినిలు

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 18:
ప్రస్తుత సమాజంలోని బాలికలను విద్యకు చేరువ చేయడం విజ్ఞానం వైపు నడిపించే దిక్సూచి లాంటిది. అమ్మాయిల చదువు కోసం ప్రత్యేకంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బాలికలను చదువులమ్మ ఒడిలాంటి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కేజీబీవీ అక్కున చేర్చుకొని విద్యను అందిస్తోంది. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు దాదాపు 400 మంది విద్యార్థినులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 346 మంది ఉన్నారు. అలంపూర్ కేజీబీవీలో చదువుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల అమ్మాయిలు ఉత్సాహం చూపుతున్నారు. కానీ నిబంధనల ప్రకారం ప్రతి క్లాసులో 40 మందిని మాత్రమే చేర్చుకోవాల్సి ఉ ందని, పరిస్థితులను బట్టి అడ్మిషన్లు తీసుకుంటున్నామని ఎస్ఓ కృష్ణవేణి తెలిపారు. ఆరవ తరగతిలో 70 మంది అమ్మాయిలకు అడ్మిషన్ ఇచ్చామని, ఇతర తరగతులకు ఖాళీలు లేవన్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థినిలు 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2022 – 23 విద్యా సంవత్సరం నుండి ఎంపీసీ, బైపిసి కోర్సులతో ఇంటర్మీడియట్ ప్రారంభించారు. 35 మంది అమ్మాయిలతో ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభం కాగా, ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ లో 80 మంది అమ్మాయిలు, సెకండియర్ లో 65 మంది అమ్మాయిలు అడ్మిషన్ పొందినట్లు ఎస్ఓ తెలిపారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్లు





కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లో 37 మంది అమ్మాయిలు, సెకండ్ ఇయర్ లో 25 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బైపీసీలో ఇ.అఖిల 944 మార్కులు, ఎంపీసీలో రేవతి 907 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇక్కడి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం 29 మంది పనిచేస్తున్నారు. కేజీబీవీకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు వందలాదిమంది బాలికలకు విద్యను అందించే అలంపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. సింగవరం బీటీ రోడ్డు నుండి కేజీబీవీకి వెళ్లే దారి మట్టి రోడ్డు కావడంతో నడిచి వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉ ంది. వర్షాకాలంలో ఆ ప్రాంతం మొత్తం బురద నీటితో నిండుకొని ఉంటుంది. కేజీబీవీ కి వెళ్లాలంటే బురదలో నడుచుకుంటూ వెళ్ళాలి. కూరగాయలు గ్యాస్ సిలిండర్ ఇతర వంట సామాగ్రి తెచ్చే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని యస్ఓ కృష్ణవేణి వాపోయారు. రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ జనవరి 25న జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇఇ,డీఇ, ఏఇ లు ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డు నిర్మాణం కోసం రూ.18 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్ కు అందజేసినట్లు ఏఇ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ఏర్పాటు చేయడం వల్ల అదనపు గదుల కొరత ఏర్పడినట్లు యస్ఓ తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యను అందించే ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వం వెంటనే సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు లో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

## టీమ్ వర్క్ గా సమన్వయం తో పని చేయాలి జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి

మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్ తో పని చేయాలని, కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని నూతన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నూతన జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమస్యలు ఆయా శాఖల వారీగా అధికారులు సమావేశం లో వివరించారు. అన్ని శాఖల అధికారుల సహకారం తో జిల్లాను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు లో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా వాణి ద్వారా ప్రజల నుండి వచ్చే దరఖాస్తులు పరిష్కరించడం లో గుణాత్మకంగా సమస్యలు పరిష్కారం చూపాలని అన్నారు.
వర్షాలు పడుతున్నందున వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్యం, వ్యాధుల నివారణకు అన్ని ముందస్తు కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళిక ననుసరించి చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా వానా కాలం సాగు పంటల విస్తీర్ణం, పంటల





సాగు, ఎరువులు, విత్తనాల సరఫరా గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. విత్తనాలు, ఎరువుల సరఫరా గురించి ప్రతి రోజు రిపోర్ట్ చేయాలని సూచించారు. విద్యా శాఖ ద్వారా పాఠశాలలు ప్రారంభం కాగానే ఒక జత యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు సరఫరా చేసినట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో అత్యవసర రిపేర్ పనులు 5 రకాల పనులు చేపట్టి నట్లు, మొదటి ,రెండవ దశలో 642 పాఠశాలల్లో పనులు చేపట్టి నట్లు తెలిపారు. మొదటి దశలో చేపట్టిన 490 పాఠశాలల్లో పనులు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. రెండవ దశలో 152 పాఠశాలల్లో పనులు పురోగతి లో నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.
ఎస్.సి.అభివృద్ధి శాఖ,ఎస్.టి.,బి.సి.,మైనార్టీ,ఇంటర్ మీడియర్ విద్య,వైద్య ఆరోగ్య శాఖ,పౌర సరఫరాల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,పరిశ్రమల శాఖ,మిషన్ భగీరథ,మున్సిపాలిటీలు ,గనులు,భూ గర్భ శాఖ, వివిధ శాఖల వారీగా వివరించారు.
ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె సూచించారు.
ఆయా శాఖల వారీగా ప్రతి నెల రెగ్యులర్ గా నిర్వహించే సమావేశాలు నిర్వహించి సమీక్ష చేయాలని అన్నారు.
శాఖల వారీగా కార్యక్రమాల అమలు సమీక్ష చేయడం జరుగుతుందని వివరించారు.
ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శ

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి)
:వనపర్తి పట్టణం శ్రీనివాసపురం టిఆర్ఎస్



కార్యకర్త జక్కుల మన్యం యాదవ్ అలాగే మర్రికుంట 9వార్డులో చీర్ల బుచ్చన్నలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి భౌతికాయానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.నిరంజన్ రెడ్డి గారి వెంట మాణిక్యం,దేవర్లనరసింహ,మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నరేష్,సంపత్ కుమార్ రెడ్డి,చిట్యాలరాము,బాబు నాయక్,మురళీ సాగర్,వీరసాగర్,తిరుపతయ్య సాగర్,తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ కామ్రేడ్ మోటూరు హనుమంతురావు

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):




సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ మోటూరు హనుమంతరావు గారి 23వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి అని, కమ్యూనిస్టు పార్టీ తీర్చిదిద్దిన వ్యక్తి, ఆయన ప్రజా సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటులో పలు అంశాలపైచర్చించి ప్రజలకు ఉపయోగపడే చట్టాలు తీసుకోవడంలో ప్రయత్నం చేశారన్నారు.ప్రజాశక్తి సంపాదకులుగా ఉంటూ రైతు, కార్మికుల సమస్యలపై ప్రభుత్వ ని నిలదీస్తూ రాసేవారు. మితవాద, అతివాద పోకడల నుండి పార్టీని రక్షించుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన నేత మోటూరు హనుమంతరావు గారిని వారన్నారు.వారి స్ఫూర్తితో రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి,నాయకులు ఉ మా, సాయి లీల, బాల పేరు, పురుషోత్తం, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు రాకూడదు

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్
- ఉప్పల ట్రస్టు ద్వారా పేదింటి బిడ్డలకు భరోసా

కల్వకుర్తి జూన్ 18ప్రజాజ్యోతి
చదువుకు పేదరికం ఎప్పుడు అడ్డు ఉ ండకూడదని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వెంకటేష్ అన్నారు మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో మార్చాల గ్రామానికి చెందిన అక్షిత కు పై చదువులు



చదివించడం కొరకు ఆర్థిక స్థోమత లేక పోవడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి హైదరాబాదులోని కృష్ణవేణి జూనియర్ (ప్రైవేట్) కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించి అమ్మాయి పై చదువులకు సహకరించడం జరిగింది. అనేక సంక్షేమాలు చేపడుతున్నామని వారు తెలిపారు అనంతరం అమ్మాయి తల్లి మాట్లాడుతూ మా అమ్మాయి చదువుకు సహకరించిన ఉ ప్పల వెంకటేష్ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్, బిఆర్ఎస్వి యువ నాయకులు తాండ్ర తిరుపతి, అల్లుడు కృష్ణ, రాజు, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాగిత రహిత కార్యకలాపాలను కొనసాగించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్18:
ప్రభుత్వ కార్యాలయాలలో కాగిత రహిత ( ఈ-ఆఫీస్) కార్యకలాపాలను కొనసాగించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ కలెక్టర్ కు తమ తమ పేర్లు,నిర్వహిస్తున్న శాఖల గురించి సంక్షిప్తంగా తెలిపారు.ఈ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు తమకు కేటాయించిన శాఖలకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ,పర్యవేక్షణ చేస్తామని ఆమె పేర్కొన్నారు.అంతకు ముందు కలెక్టర్ ను పరిచయం






అన్నారు.రెండు రోజుల క్రితం జిల్లా నూతన కలెక్టర్ గా ఆమె బాధ్యతలు స్వీకరించగా,మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ శిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.గత కలెక్టర్ మాదిరిగానే తాను కూడా అందరూ అధికారుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.జిల్లా అధికారుల్లో చాలా మంది సీనియర్ అధికారులు ఉండటం పరిపాలన పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇక నుంచి చేసుకున్న జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి పనులు, ప్రభుత్వ లక్ష్యం, ప్రస్తుత స్థితి పై కలెక్టర్ కు నివేదికలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్త ల్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌కు స్థలం ఉన్నట్టా..? లేనట్టా..?

- చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం
- జంతువుల కళేబారాలు, చికెన్ సెంటర్ల వ్యర్థాలు సైతం ఇక్కడే డంపింగ్
- పాత డంపింగ్ యార్డ్ ని పార్కింగ్ స్థలంగా మార్చి 18 నెలల కాలం గడిచింది
- దుర్గంధం వెదజల్లుతోన్న కరకట్ట డంపింగ్ యార్డు..
- ఆస్పత్రుల పాలవుతున్న ప్రజలు..
- డంపింగ్ యార్డును చెరువు నుంచి మారుస్తారో..? ఇంకా కొన్నాళ్లు అక్కడే కొనసాగిస్తారో..?
- వర్షాలు కురిస్తే ఆ దారి గుండా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడతారు
- అధికారుల సమన్వయ లోపమే దీనికి కారణమని స్థానికుల గుస గుసలు
- నిర్లక్ష్యంకు నిలువుటద్దం - పట్టింపు లేని అధికారులు



**పర్వతగిరి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం రిజర్వాయర్ (పెద్ద చెరువు)కు సమీపాన లక్షలు ఖర్చుపెట్టి డంపింగ్ యార్డ్ ను నిర్మించారు. అలా నిర్మించిన డంపింగ్ యార్డ్ స్థలం పర్వతాల శివాలయం పార్కింగ్ స్థలంగా ఏర్పాటు చేశారు. డంపింగ్ చెత్తను ను పోలుకమ్మ చెరువు కట్టపై నెక్కొండ పర్వతగిరి ప్రధాన రహదారి పక్కనే చెరువు నీళ్లలో కలిసే విధంగా చెత్తను వదులుతున్నారు. పక్కనే స్మశాన వాటిక దహన సంస్కారాలు నిర్వహించే గ్రామ ప్రజలు కొరివి పెట్టె ముందు అదే నీళ్లలో స్నానం చేసి కొరివి పెట్టి అనారోగ్య బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చుట్టుపక్కల మొత్తం పంట పొలాలే ఉండటంతో రైతులు ప్రతిరోజు తరచూ ఆధారి గుండానే వెళుతున్నారు. దాదాపు ఎటు 200 మీటర్ల దూరం వరకు దుర్వాసన రావడంతో రైతులు పంట పొలాలకు వెళ్లడానికి జంకుతున్నారు. గత సంవత్సరం జనవరి నుండి నేటి వరకు పొలుకమ్మ చెరువులో రసాయన, చెత్త, చెదరాలు వ్యర్థాలతో వెలువడుతున్న దుర్గంధంతో స్థానికులు,రైతులు, పాదచారులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల సమన్వయ లోపమే దీనికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటువైపుగా వెళుతున్న సమయంలో వదిలేసిన చెత్తకు నిప్పు పెట్టి ఉంటున్నది ఆ పొగతో రోడ్డు మొత్తం కమ్మి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే అధికారులు చొరవ చూపించి డంపింగ్ యార్డ్ ను వేరొక చోటుకు మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని పాదాచారులు, ప్రయాణికులు, వాహనదారులు రైతులు కోరుతున్నారు.

**చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం....**

ఊరు మొత్తంలో సేకరించిన తడి పొడి చెత్తను పంచాయితీ సిబ్బంది సేకరించి ఊరికి అతి దగ్గరలో ఉన్న పోలుకమ్మ చెరువు కట్ట పై స్మశాన వాటిక పక్కనే ప్రధాన రహదారి కి అనుకోని వదులుతున్నారు. పందులు కుక్కలు కోతులు ఆ చెత్తలో దొర్లడం వల్ల ఇటు రోడ్డు పైకి అటు నీళ్లలోకి వెళుతుంది. నీళ్లు తాకడంతో ఇంకా దుర్వాసన అధికమై దహన సంస్కారాలు చేయడానికి వచ్చిన ప్రజలు అక్కడ కాసేపు నిలబడ లేని పరిస్థితి నెలకొంది. కొరివి పెట్టే వ్యక్తులు ఆ నీళ్లలో స్నానాలు చేసి అనారోగ్యం వారిన పడుతున్నారు.

**కాలయాపన చేస్తున్న అధికారులు....**

రేపు మాపొంటు కాలయాపన చేసున్నారు.డంపుచేసిన చెత్త కంపుకొడుతున్న పట్టించుకోకపోవడం గమనార్హం. అధికారులు తెలిసి కూడా కాలయపనచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ గ్రామ ప్రజలు ప్రయాణికులు రైతులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.

**తరచూ ఆసుపత్రుల పాలవుతున్నాం..**

వ్యర్థ రసాయనాల నుండి వెలువడుతున్న ఈ మురుగు నీరు విస్తరించి ఉన్న ప్రాంతమంతా పచ్చని చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. దీనికితోడు స్థానికంగా చనిపోయిన జంతువుల కళేబరాలనూ ఇక్కడే పడేయడం, డంపింగ్ యార్డు పైనుంచి వచ్చే కొంత మురుగు నీరు దీనికి తోడవ్వడంతో సమస్య మరింత ఎక్కువవుతుంది. ఈ దుర్వాసనతో ఆ పక్కనే వ్యవసాయ పనులకు తరచూ వెళ్తున్న రైతులు అస్వస్థతలకు గురవుతూ.. ఆస్పత్రుల పాలవుతున్నారని వ్యవసాయ కూలీలు, రైతులు వాపోతున్నారు.

## బస్‌సర్వీస్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం, జూన్ 18 (ప్రజా జ్యోతి):** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంగణం లో మంగపేట మండలం నర్సింహ సాగర్ గ్రామానికి వెళ్ళే బస్ ను పూజ చేసి బస్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.అనంతరం మంత్రి సీతక్క బస్ లో ప్రయాణించి జిల్లా కలెక్టర్ దివాకర, మరియు ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏటూరు నాగారం మండల కేంద్రములో బస్ డిపో ఏర్పాటు, ములుగు జిల్లా కేంద్రములో ఉన్న బస్ స్టాండ్ ను మోడల్ బస్ స్టాండ్ గా తిరిచిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం:మంత్రి సీతక్క

**ఏటూరునాగారం,జూన్ 18(ప్రజా జ్యోతి):** ఏటూరునాగారం మండలం లోని చిన్నబోయిన పల్లి గ్రామానికి చెందిన అంగన్ వాడి టీచర్ గా పని చేస్తూ ఇటీవలే హత్యకు గురై మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి 50 వేల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,తో పాటు అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఐసీడీఎస్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వరదలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

✻ జిల్లా కొత్త కలెక్టర్ దివాకర



**ఏటూరునాగారం జూన్ 18 (ప్రజా జ్యోతి ):** వచ్చే వర్షాకాలంలో వరదలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా నూతన కలెక్టర్ దివాకర ప్రజలకు సూచించారు.ఈ మేరకు ఆయన మండలంలోని కొండాయి దొడ్ల మల్యాల గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ గత ఏడాది అనూహ్యంగా వరదలు రావడంతో కొండయి కు చెందిన ఎనిమిది మంది గ్రామస్తులు పడ్డారు.అందువలన ఈసారి ప్రజలు వరదలతో పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాకాలంలో జిల్లా మండల యంత్రాంగం వరదలు ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం సూచనలు చేస్తూ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించి వరదలతో ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటామని అందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అలాగే దొడ్ల వద్ద తాత్కాలికంగా ఇనుప వంతెనను ఏర్పాటు చేయడానికి పనులను ప్రారంభించారు. వర్షాకాలం తర్వాత బ్రిడ్జికి సంబంధించిన పనులు చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వీర నారి రాణి ఝాన్సీ లక్ష్మి భాయి గారి 166వ వర్ధంతి



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వీర నారి రాణి ఝాన్సీ లక్ష్మి భాయ్ 166 వ వర్ధంతి వేడుకలు నేతాజీ సమితి ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మాలార్పణ చేయడం జరిగింది.అనంతరం మానుకోట గవర్నమెంట్ బాలికల పాఠశాల లోని K గిరిజ, E. శ్రీవాణి, k. వసంత, G. సునీత టీచర్స్ కి కుంట రజిత ధర్మజాగారణ ద్వారా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది .నేతాజీ సేవ సమితి అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నేతాజీ సేవా సమితి సేవలలో ఒక భాగమైన వ్యక్తుల యొక్క స న్మానం ఝాన్సీ లక్ష్మి భాయి గారి వర్ధంతి సందర్భంగా మొదలుపె ట్టాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి నిర్వ హణ కార్యదర్శి కుదురుపాక వివేక్, ధర్మ జాగరణ మానుకోట నగర ప్రముఖ్ రాణా శంకర్ ,సుశ్రుత ఫౌండేషన్ అధినేత డా. రవీందర్ నాయక్, ఆకారపు విశ్వనాథం, మైస రోహిత్, రవి యాదవ్, సామ శ్రీనివాస్, మాస్టర్ ప్రజ్వాల్, విశ్రాంత సైనికులు సత్యనారాయణ, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో బయటి ప్రదేశాలలో చెత్త వేసిన వారికి జరిమానా విధింపు

**వర్ధన్నపేట, జూన్ 18 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలోని జాతీయ రహదారిపై ,విధి విక్రయాదారులు చికెన్& మటన్ షాపు హోటల్ వారి కి తెలియజేయునది. మీ యొక్క షాపుల లో వుండే చెత్త మున్సిపల్ ట్రాక్టర్ లో లేదా డంపింగ్ యార్డ్ దగ్గర మాత్రమే చెత్తను వేయవలెను.బయటి ప్రదేశాల్లో చెత్తను వేసినచో చట్టరీత్యా చర్యతో పాటు 5000/- జరిమానా విధించడం జరుగుతుంది. అని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ పట్టణ వ్యా పారస్తులు అందరూ కూడా ఇట్టి విషయాన్ని గమనించవలసిందిగా కోరారు.

## నేటి బాలలే రేపటి పౌరులు బాలల హక్కులు కాపాడాలి




బాలల హక్కుల సౌరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోమయ్య

**పాలకుర్తి జూన్ 18( ప్రజా జ్యోతి)** బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం లో కల్పించిన బాలల హక్కులను కాపాడాలని బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోమయ్య మంగళవారం ఎస్ ఐ ప్రసన్న కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబదు మండలంలోని కర్నేపల్లి గ్రామంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా బాలికలపై అత్యాచారం ను గుర్తు చేస్తూ మండలములో ఇటుకల బట్టి లలో వ్యవసాయేతర కూలీలుగా పనిచేస్తున్న బాల బాలికల కు ఎలాంటి రక్షణ లేకుండా యజమానులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని,18 లోపు బాల బాలికలను బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని వారికీ రక్షణ కల్పించాలని తెలిపారు. కుటుంబ ఆర్థికపరమైన సమస్యలకు తల్లిదండ్రులు పిల్లలను కార్మికులుగా మార్చారని వారి ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలని అన్నారు.

## షాపురంలోహిత గ్రామాలకు బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలి

-డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**సంగెం జూన్18(ప్రజాజ్యోతి):** మండలంలోని షాపూర్, లోహిత, రామచంద్రపురం గ్రామాల ప్రజలు బస్ సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే గతంలో ఉన్న షాపూర్ బస్ సర్వీస్ ను మళ్ళీ నడపాలని వరంగల్ నుండి గవిచర్ల రామచంద్రపురం,లోహిత,గ్రామాల మీదుగా షాపూర్ కు బస్సు సర్వీసును వేయాలని మంగళవారం హన్మకొండ డిపో మేనేజర్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేనేజర్ స్పందిస్తూ... రీజినల్ మేనేజర్ సూచన మేరకు ఇప్పటికే అయా రూట్ లో సర్వే నిర్వహించామని,ప్రతిపాదనలు పంపామని డిపో మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,సంగెం మండల సమన్వయ కమిటీ సభ్యులు సోమిడి అంజన్ రావు,షాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోనికెన శ్రీనివాస్,లోహిత గ్రామ పార్టీ అధ్యక్షులు సత్తన్న,రామచంద్రపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఈక బుచ్చయ్య,ఎంపీటీసీ చిదిరాల రజిత రాజు,మాజీ ఎంపిటిసి బాబు,రాజేశ్వర్ రావు సట్ల దేవేందర్, బిక్షపతి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**చిట్యాల (ప్రజా జ్యోతి) జూన్ 18,** మండల కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 1 35 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థినీలు అధికారులు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల క్రీడలకు సరియగు ఆటస్థలం ప్రిన్సిపాల్ కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై సరస్వతీ దేవి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు ప్రాథమిక దశ నుంచి లక్ష్యాలను నిర్దేశించుకుని సాధనకు పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ జిల్లా నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలకల రాయకుమురు, కో ఆప్షన్ సభ్యులు ఎండి రాజ మహమ్మద్, కొక్కుల సదానందం ఎంపీటీసీలు కట్కూరి పద్మ, ఎంపీటీసీ 2 డబ్బేట అనిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గురుకులాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాండలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సంబరాలు

✻ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన వరంగల్ జిల్లా వాసి అనిల్ కుమార్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 18 (ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ఉగాండ దేశం కంపాలా నగరం లో ఉన్న ప్రవాస భారతీయులు ఘనంగా ఆత్మీయ సంబరాలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గడిచిన ఐదు సంవత్సరాల్లో 30ఏళ్ళు వెనుకబడిపోయింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు.చంద్రబాబు ప్రవేశ పెట్టిన టెక్నాలజీ ద్వారా చదువుకొని ఉగాండా వచ్చి ఉద్యోగ వ్యాపారల్లో స్థిరపడ్డాము అని వారు సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారి నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలుగు ప్రజలు మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని ఆశభావం వ్యక్తం చేసారు.విదేశీ గడ్డ మీద మూడు పార్టీలని ఒకచోట కలిపి ఆత్మీయ సమావేశం నిర్వహించిన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామ వాసి గరికపాటి అనిల్ కుమార్ ని బీజేపీ, జెనసేన టీడీపీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమం లో ప్రవాస బారతీయులు జంపని బాలాజీ,పొన్నం కిరణ్, శేషు, భాను, భరత్, కళ్యాణ్,నాయుడు,బీజేపీ నుండి నవులూరి సుదీర్, గోళీ అశ్విని, స్రవంతి, కోట అనిల్,జనసేన నుండి పసుపులేటి ప్రవీణ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మేనేజింగ్ కమిటీ



**హన్మకొండ, జూన్18( ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్యాను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గం కలిసి శాలువాతో సన్మానించి, బ్లాంకెట్స్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు . రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించి రెడ్ క్రాస్ సొసైటీ సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ



**టేకుమట్ల జూన్ 18** ప్రజాజ్యోతి న్యూస్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లు పంపిణీ చేసిన జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు బాలికల విద్య సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు కస్తూర్బా గాంధీ విద్యార్థినీలు ప్రథమ దశ నుంచి లక్ష్యాలను నిర్దేశించుకుని సాధనకు పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జెడ్పిటిసి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి,మాజీ సర్పంచ్ అడగాని రామారావు, మాజీ ఉపసర్పంచ్ కూర వెంకట్ రాజిరెడ్డి,మండల నాయకులు లింగంపెల్లి కిరణ్ రావు, బోండ్ల మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

శ్రీమతి గుండెబోయిన నాగమణి
మహిళ మోర్చ అధ్యక్షురాలు - మహబూబాబాద్

**గార్ల, జూన్ 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలు శ్రీమతి శిల్ప రెడ్డి గారి పిలుపు మేరకు ఆశ వర్కల సమస్యలపై మంగళ వారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఆశ వర్కర్లకు తలపెట్టిన పరీక్షలు వెంటనే నిలుపుదల చేయాలని మరియు 2023 ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కలకు నెలకు 18 వేలు, మరియు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతి నెల 1 వ తేదిన జీతాలు ఇవ్వాలని , 22 సాధారణ సెలవులను ఇస్తు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పరిగణిస్తాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ... అధికారంలోకి వచ్చిన సందర్భంగా వారికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రకళ, గార్ల మండల అధ్యక్షురాలు ఆజ్మీర సుమలత, బయ్యారం మండల నాయకురాలు విజయ, మంగమ్మ,కుమారి ,స్వరుప తదితరులు పాల్గొన్నారు.

# పిట్నెస్ లేని వాహనాలలో విద్యార్థులను తరలిస్తున్నారంటూ ఎం వి ఐ కి విద్యార్థి సంఘాల పిర్యాదు

మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణం తోపాటునియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులు, ఇతర వాహనాలలో విద్యార్థులను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని బీసీ విద్యార్థి సంఘం, మాలమహానాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని మరియు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాత బస్సులను కొనుగోలు చేసి వాటికి రంగులు వేసి ఫిట్నెస్ లేకున్నా,ఫిట్నెస్ పరీక్షలు చేయించకుండా, రవాణా శాఖ అధికారులు అనుమతులు లేకపోయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా అవే బస్సులలో విద్యార్థులను స్కూల్ కి తరలిస్తూ విద్యార్థుల జీవితాల తోచెలగాటమాడుతున్నాయని ఆరోపించారు.తక్షణమే రవాణా శాఖ అధికారులు అన్ని ప్రైవేటు పాఠశాలల లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బట్టు శ్రీకాంత్ మాదిగ, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, విద్యార్థి సంఘ నాయకులు నాగరాజు, సురేష్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేములపల్లి లో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన సదుపాయాలను,



ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సదుపాయాలు, ఉపాధ్యాయుల తీరుపై అడిగి తెలుసుకున్నారు. స్కూల్ యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ అందయా అంటూ ఆరా తీశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయుల వైఖరిని తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కోరారు. నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాలను పరిశీలించారు. త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వసతి గృహంలో మెనూ సక్రమంగా అమలు చేయాలని, ఉపాధ్యాయిని ఏర్పాటు చేసి ట్యూషన్ బోధించాలని కోరారు. ప్రభుత్వం అందజేసే సౌకర్యాలు, సదుపాయాలను సక్రమంగా అందజేసి, నాణ్యమైన విద్య అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేయాలని, దీనికి అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలో వసతి గృహాలలో తాను ఆకస్మిక తనిఖీలు చేపడుతానని, ఎవరు తప్పు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్,హాస్టల్ సంక్షేమఅధికారి,పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా వరకు ఆర్టీసీ బస్సు నడపాలి

## గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్

పాలక వీడు, జూన్ 18(ప్రజా జ్యోతి ): మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న జాన్ పాడ్ దర్గా వరకు ఆర్టీసీ బస్సును నడపాలని



గిరిజన శక్తి స్టేట్ సెక్రటరీ కెలావత్ మధు నాయక్ మంగళవారం మిర్యాలగూడ డిపో మేనేజర్ బుల్లెద్దు పాల్ కు వినతి పత్రం అందజేశారు. మధు నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీ వారు జాన్పాడు దర్గా వరకు ఆర్టీసీ బస్సును నడపకుండా జాన్పాడు గ్రామం వరకు ఆర్టీసీ బస్సు వస్తుందని ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని మహంకాళి గూడెం, రావిపాడు, దర్గా, శూన్య పాడు, కల్మెట్ తండ ప్రజలు బస్సు లేక ఇబ్బంది పడుతున్నారని, వెనువెంటనే ఆర్టీసీ బస్సు దర్గా వరకు నడపాలని కోరినారు. వారు స్పందించి దర్గా వరకు బస్సు నడుపుతామని హామీ ఇచ్చినారని మధు నాయక్ తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీల్లు దగ్ధం

కోదాడ టౌన్ జూన్ 18 ( ప్రజా జ్యోతి) కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర గ్రామంలో నీ సుందరయ్య కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీలు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తమ్మర గ్రామానికి చెందిన మొగిలి వెంకన్న తన కుటుంబ సభ్యులతో సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చలరేగడంతో పూరి గుడిసె మొత్తం బూడిదయింది. ఇంట్లో ఉన్న సామాన్లు, ఇటీవల గొర్రెలు అమ్మగా వచ్చిన 4 లక్షల రూపాయలు, టీవీ ,మూడు తులాల బంగారం ,రెండు బీరువాలు దగ్ధమైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆ ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంట్లో నిండుగా రెండు గ్యాస్ సిలిండర్లు ఉండడంతో అంత భయపడ్డారు. ఆ ఇంటికి అనుకునే అంగన్వాడీ కేంద్రం కూడా ఉ ఒడడంతో పెను ప్రమాదం తప్పింది అని స్థానికులు తెలుపు తున్నారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ స్పందించి వారికి



న్యాయం చేస్తానని తెలిపారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# నల్గొండ ప్రజల కోసం టీం వర్క్ చేద్దాం

- వచ్చే సోమవారం నుండి జిల్లా స్థాయిలో నిర్వహించినట్లుగానే మండల స్థాయిలో ప్రజావాణి
- మండల స్థాయిలో పాలనను పటిష్టం చేద్దాం
- ప్రజల అన్ని రకాల సమస్యలను తీర్చేందుకు ముందు ఉందాం
- నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపు



నల్లగొండ జూన్ 18(ప్రజాజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఒక బృందంగా పనిచేద్దామని నూతన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారుల తో సమావేశం అయ్యారు. రెవెన్యూ అంశాలతో పాటు, ప్రజలకు



సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు చొరవ చూపించాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారికి నమ్మకాన్ని, భరోసాను కల్పించాల్సిన అవసరం ఉ ఒదని అన్నారు. ప్రత్యేకించి పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులన్నింటిని రానున్న 15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకుగాను మండల స్థాయి నుంచి మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారులు సిబ్బంది ఒక బృందంగా పని చేద్దామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లుగానే, ఇకపై మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకుగాను మండల స్థాయిలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతి సోమవారం పూర్తిగా ప్రజలకు కేటాయించాలని, ప్రజావాణిలో రెవెన్యూ, సంక్షేమ, అభివృద్ధి, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే పంచాయతీ కార్యదర్శుల సేవలను తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించడం, కాని వాటికి ఒక దారి చూపించడం చేయాలని,నల్గొండ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని, ఎవరు గైర్హాజరు కాకూడదని అన్నారు. రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారం పై ముందుగా దృష్టి సారించాలని, ప్రత్యేకించి భూములకు సంబంధించి పొజిషన్లో ఉన్న రైతులు, టైటిల్ పరిశీలన, ప్రభుత్వ ప్రాధాన్యత, న్యాయపరమైన వివాదాల వంటి అంశాలపై ఎక్కువగా దృష్టి సారించాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే ఎందుకు తీరస్కరిస్తున్నామో స్పష్టంగా తెలియజేయాలని ధరణికి సంబంధించిన రికార్డులు అన్నిటిని జాగ్రత్తగా నిర్వహించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధరణికి సంబంధించి జివిఎల్ఎం, కోర్టు కేసులు, జిపిఏ, నాలా, సక్సెసన్, మిస్సింగ్ సర్వే నంబర్, టిఎం- 33 తదితరఅన్ని అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్డీవోలు వారి డివిజన్కు సంబంధించి పూర్తి నియంత్రణ కలిగి ఉండాలని, వారి లాగిన్ లో ఉన్న అన్ని పిటీషన్లను పెండింగ్లో ఉ ఒచుకోవద్దని తెలిపారు. తక్షణమే మీసేవ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి మరోసారి ధరణిపై శిక్షణ ఇవ్వాలని, పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిశీలించాకే మీసేవ ఆపరేటర్లు పోర్టల్ లో అప్లోడ్ చేసే విధంగా వారికి సూచనలు జారీ చేయాలని, తప్పుగా అప్లోడ్ చేయకూడదని అన్నారు. భూముల సర్వే కి సంబంధించి సర్వేయర్లు జాగ్రత్తగా సర్వే పనులు నిర్వహించాలని, ఎక్కడ తప్పు చేయొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి,శ్రీనివాసరావు ,శ్రీరాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాసులు, అన్ని మండలాల తహసిల్దారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, ఆయా విభాగాల పర్యవేక్షకులు, ఈ రెవెన్యూ అధికారుల సమావేశానికి హాజరయ్యారు.

# నేడు చిలుకూరుకు మంత్రి రాక

చిలుకూరు జూన్ 18 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో చిలుకూరు నుంచి మండలంలోని జెర్రిపోతుల గూడెం వరకు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 16కోట్లతో మంజూరైన నూతన డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రతిఒక్క కార్యకర్తకు అండగా ఉంటాం

## దొంతగాని అప్పారావు గౌడ్

కోదాడ టౌన్ జూన్ 18 ( ప్రజా జ్యోతి) కోదాడ,జూన్ 18:మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ నివాసి అయినటువంటి దాచేపల్లి శీను తండ్రి సైదులు అనే వ్యక్తికి



తమరబండపాలెం దగ్గర గత కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్ అయినది అది తెలుసుకున్న కాపుగల్లు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దొంతగాని అప్పారావు గౌడ్ వారికి ఆర్థిక సాయం 10000 రూపాయలు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను కుటుంబం ఎంతో పేద కుటుంబం శ్రీను పనికి వెళ్తేనే ఆ కుటుంబం నడవడం కష్టం అటువంటి వ్యక్తి మంచం మీద పడటంతో ఆ కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఆర్థికంగా ఎదుర్కొంటుందని అన్నారు.గ్రామంలో ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన ఎంపిడిఓ,ఎంపిఓ

- పూర్తి స్థాయిలో విచారణ చేపడతామన్న అధికారులు.
- నోటీసులు ఇవ్వని కార్యదర్శులపై చర్యలు?

చింతపల్లి జూన్ 18 (ప్రజాజ్యోతి) ,ఫామ్ ల్యాండ్ పేరుతో ప్లాట్ల, దందా అనే శీర్షిక ప్రజాజ్యోతి లో ప్రచురితమైన కథనాననికి మండల సంబంధిత అధికారులు స్పందించి వివరణ ఇచ్చారు.మండలంలోని అనుమతులు లేకుండా నిర్మించిన ఫామ్



ల్యాండ్స్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ,సుజాత, ఎంపిఓ ప్రవీణ్ శ్రీధర్ తెలిపారు. అనుమతి లేకుండా నిర్మించిన ఫామ్ ల్యాండ్స్ యాజమనానికి నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకి తెలిపారు. అయితే ఎవరైతే నోటీసులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తారో అలాంటి కార్యదర్శులపై జిల్లా అధికారులకు పిర్యాదు చేయడంతో పాటు కార్యదర్శులకు నోటీసులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఎంపిఓ ప్రవీణ్ శ్రీధర్ తెలిపారు.అనుమతులు లేకుండా నిర్మిచిన ఫామ్ ల్యాండ్ యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ రీజియన్ రోటరీ క్లబ్ మొదటి బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ గా అవార్డు అందుకున్న చెన్న లక్ష్మణ్

భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి)

గత రెండు రోజుల నుండి భద్రాచలం లో శంకరాభరణం పేరిట,జరిగిన రోటరీ క్లబ్ అవార్డు,ఫంక్షన్ లో భువనగిరి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ సేవలను గుర్తించి రోటరీ క్లబ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భూషిరెడ్డి శంకర్ రెడ్డి,ఆయనను శాలువాతో సత్కరించి బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ గా,మొదటి అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్




మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి మొదటి బెస్ట్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.అదే విధంగా పేద ప్రజలకు మరిన్ని ఉచిత సేవలు చేయాలని ఆయన సూచించారు.అలాగే రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న చెన్న లక్ష్మణ్ మాట్లాడుతూ నేను పేద ప్రజలకు,రోటరీ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ను ఇచ్చి నందుకు రాష్ట్ర గవర్నర్ కు అలాగే నాకు అవార్డు,రావడానికి కారణమైన రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా అందరి సహకారం తో మున్ముందు పేద ప్రజలకు నా వంతు సహాయం చేస్తానని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




# పబ్బతిరెడ్డి చిలకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉషయ్య

నార్కట్ పల్లి జూన్ 18 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని శేరు బావి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బతి రెడ్డి సంతోష్ రెడ్డి నాయనమ్మ చిలకమ్మ అకాల మరణంతో మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య సందర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బత్తుల జలంధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అలుగుబెల్లిదయాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అశోక్‌నగర్ మెయిన్ రోడ్డు గుంతలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

– గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18. కామారెడ్డి పట్టణంలోని మంగళవారం అశోక్ నగర్ మెయిన్ రోడ్ లో గల వున్న గుంతలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, గుంతలను పరిశీలించారు, గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ ఈ యొక్క గుంతల సమస్యను మున్సిపల్ అధికారులకు తెలియజేశారు మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ తొందరలో ఈ యొక్క సమస్యను మీరు పరిష్కరించాలి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లోని, మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, వార్డ్ కౌన్సిలర్ విజయ్ భాస్కర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, రామ్మోహన్, చాట్ల వంశీకృష్ణ, ఏఈ. శంకర్, పాల్గొన్నారు.

## అహ్మద్ బిఎడ్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్ పట్టా



కామారెడ్డిజిల్లా దోమకొండ, 18 జూన్ ( ప్రజాజ్యోతి ) కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలంలోని అహ్మద్ బి ఎడ్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఆసం కల్పన ఎడ్యుకేషన్ విభాగంలో పీహె చ్ డి డాక్టరేట్ పట్టా పొందారు. భిక్నూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన ఆసం కల్పన సన్రైజ్ విశ్వ విద్యాలయంలో ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. "ఎంపిరికల్ స్టడీ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్ కెరియర్ ప్లానింగ్ విత్ రెస్పెక్ట్ టు కంటిన్యూయేషన్ ఆఫ్ హోమ్ ఎన్విరాన్మెంట్ అండ్ లెవెల్ ఆఫ్ ఎంబిసియన్" అనే అంశంపై డాక్టర్ జగదీష్ బాబులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో పరి శోధనలు చేసి యూనివర్సిటీలో సమర్పించారు .వాటిని పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు ఆమెకు పీహెచ్డీ ప్రధానం చేశారు. తమకు డాక్టరేట్ రావడానికి పూర్తి సహకారం అందించిన యూనివర్సిటీ అధికారులు మరియు కుటుంబ సభ్యులకు ఎంతో రుణపడి ఉంటారని ఈ సందర్భంగా కల్పన చెప్పారు. గ్రామానికి చెందిన ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల గ్రామస్తులు,కళాశాల సిబ్బంది ఆమెను అభినందించారు.

## క్యాన్సర్ వ్యాధితో ఉపాధ్యాయుడు మృతి



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 18 : రెంజల్ మండలంలోని బోర్గం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు మృతి చెందినట్లు పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఇసంపల్లి గంగాధర్ అనే ఉపాధ్యాయుడు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తుది శ్వాసను విడిచినట్లు కుటుంబీకులు తెలిపారని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఉపాధ్యాయుల బృందం తరఫున మరియు రెంజల్ మండల పిఆర్టియు శాఖ పక్షాన నివాళులు అర్పించారు.

## జూనియర్ నేషనల్ రగ్బీ 7ఎస్ ఛాంపియన్ షిప్ జట్టుకు సిరికొండ ఉన్నత పాఠశాల విద్యార్థి



సిరికొండ, జూన్ 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ జూన్ 25 నుండి 26 వరకు శ్రీ ఛత్రపతి స్పోర్ట్ కాంప్లెక్స్ బెల్ వాడి పూణే లో జాతీయ స్థాయిలో జరగనున్న రగ్బీ అండర్ 18 జూనియర్స్ బాయ్స్ టోర్నమెంట్ కు సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బాదవత్ ఆకాష్ ప్రాతినిధ్యం వహించనున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ తెలిపారు. టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావలని ఆకాంక్షించారు. విద్యార్థి కి ఉత్తమమైన శిక్షణ ఇచ్చి ఈ స్థాయి కి తీసుకువచ్చిన వ్యాయమ ఉపాద్యాయులు అబ్బయ్య ని,విద్యార్థి ఆకాష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆధార్శ పాఠశాల చైర్మన్ గోదావరి, ఉపాద్యాయులు సునీత, యూసుఫ్ ఖాన్,అన్నపూర్ణ, అబ్బయ్య,రాచర్ల గంగాధర్ ,రాజమనితదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి: కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, జూన్ 18, (ప్రజాజ్యోతి): ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మంగళవారం ఆయన, బీజేపీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డి. ఎన్ వెంకటేష్,బిజెపి నాయకులతో తరలి వెళ్ళి మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జి. రాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలతో ఆడుకుంటోందని విమర్శించారు. ప్రజా పాలన కార్యక్రమంలో అనేక మంది ఉచిత విద్యుత్, రేషన్ కార్డ్స్, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న,నేటికీ అర్హులైన వారికి ఆయా సంక్షేమ పథకాలు అందట్లేదని తెలిపారు. చాలా మంది దరఖాస్తులు, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో మాయమైనాయని ఆరోపించారు. వెంటనే అటువంటి వారికి సహాయం చేసేందుకు సహాయక బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే బోనాలు వినాయక చవితి పండుగలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మ త్తులు చేపట్టాలని కోరారు. సర్దార్ పటేల్ నగర్ లో స్మశాన వాటిక ను బాగు చేయాలని, నాలా పూడిక తీత పనులు చేపట్టాలని, దోమల సమస్యను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమ శ్రీనివాస్, ధనరాజ్, లక్ష్మణ్ గౌడ్, విఠోభా, ఉడుత నవీన్, నాగరాజ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాత మల్కాజిగిరిలో కార్పోరేటర్ శ్రవణ్ పర్యటన

మల్కాజిగిరి, జూన్ 18, (ప్రజాజ్యోతి): పాత మల్కాజిగిరిలో మంగళవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు మంచి నీటి ప్రెషర్, బోర్ మరమ్మత్తు సమస్యలను పరిశీలించారు. నీటి వేగ సామర్థ్యం పెంచడానికి నూతన జంక్షన్స్, పైప్ లైన్స్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్, జలమండలి అధికారులకు సూచించారు. త్వరలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానిక ప్రజలకు హామీనిచ్చారు.



## నేడు శివాజీ విగ్రహం విష్కరణ



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 18 : రెంజల్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు క్రాంతి క్రాంతి కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇర్ల రాజు తెలిపారు. బుధవారం రోజున మండల కేంద్రంలో హిందూ హృదయ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం 350 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణను శ్రీశ్రీశ్రీ మల్లారం పీఠాధిపతులు పిట్ల కృష్ణ మహారాజ్, ఆర్ఎస్ఎస్ వక్త- నర్రా వెంకట శివకుమార్ జీ లా నేతృత్వంలో ఉదయం 10:30 గంటలకు ఆవిష్కరణ చేపడం జరుగుతుందన్నారు. కావున రెంజల్ మండలంలోని గ్రామంలోని ప్రతి హిందువు బంధువులందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బాలుర వసతి గృహంలో కాళీ సీట్ల భర్తీకి విద్యార్థులకు ఆహ్వానం

సిరికొండ, జూన్ 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ ప్రభుత్వ షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ, బాలుర వసతిగృహం సిరికొండ నందు 5 తరగతి నుండి 10 తరగతి ఎస్సీ, ఎస్టి, బీసీ విద్యార్థులకు ఎటువంటి రాతపరీక్ష లేకుండానే నేరుగా వసతి గృహంలో ప్రవేశం ఇవ్వబడునని, విద్యార్థులకు కావలసినవి ఆదాయా దృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం 4 ఫోటోలు ,ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ లు సమర్పించాలని, ఈ అవకాశాన్ని నిజామాబాద్ జిల్లా విద్యార్థులు వినియోగించుకోగలరని వసతి గృహ సంక్షేమాధికారి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర సమాచారం కొరకు ఈ క్రింది నంబర్ లలో సంప్రదించాలని కోరారు. 7997802943, 9493927414.

## కరెంట్ సమస్య తీర్చాలని చిన్నవాల్గోట్ గ్రామస్తుల సబ్స్టేషన్ ముట్టడి



సిరికొండ, జూన్ 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ గత వారం రోజులుగా మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని పలుమార్లు స్థానిక సబ్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణితో కరెంటు కోత విధిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం చెంది మంగళవారం స్థానిక సబ్స్టేషన్ ను ముట్టడించారు. ఆదివారం రాత్రి సమయంలో చిన్నపాటి వర్షానికి, గాలి దుమారానికి సబ్ స్టేషన్ నుండి చిన్నవాల్గోట్ గ్రామానికి వస్తున్న విద్యుత్ లైన్ లో సమస్యలు ఉన్నాయంటూ కరెంటు కోత విధిస్తున్నారు గత 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్ కావడంతో అట్టి లైన్ కి చెట్ల కొమ్మలు, వర్షపు నీరు తగలడంతో విద్యుత్ స్తంభాల పైన గల పిట్టలు పగిలి, విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కల్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకుంటున్నారని ఒకే గ్రామానికి వచ్చిన విద్యుత్ వైర్లకి మధ్యలో సిరికొండ, కుర్థుల్ పెట్ గ్రామాల కనెక్షన్ ఉండడంతో ఎక్కడ సమస్య జరిగిన చిన్నవాల్గోట్ గ్రామంలోనే సమస్య ఉందంటూ విద్యుత్ కోత విధించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఏడి ఈ డిచ్పల్లి శ్రీనివాస్ కు సమస్యను వివరించగా విద్యుత్తు కోతను లేకుండా సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో చిన్న వాల్గోట్ గ్రామ యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సత్తిరెడ్డి నగర్‌లో కార్పోరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, జూన్ 18, (ప్రజాజ్యోతి): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్ లోహమంగళవారం స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి డ్రేనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని ఈ సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ..కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోహడీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రి,అశోక్ కుమార్, సునీల్,సురేందర్,కృష్ణ రావు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'దోభిఘాట్' స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలి



మల్కాజిగిరి, జూన్ 18, (ప్రజాజ్యోతి): గౌతంనగర్ డివిజన్ అన్నపూర్ణ సోసైటీ కాలనీ సమీపం లోని ప్రభుత్వ భూమిలో రజకులకు కేటాయించిన 'దోభిఘాట్ స్థలాన్ని' కబ్జాదారుల నుంచి కాపాడాలని తెలంగాణ రాష్ట్ర రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేష్ కోరారు. మంగళవారం స్థలాన్ని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..సర్వే నెం 8441 లో ప్రభుత్వ స్థలంలో కొంత దోబిఘాట్ కు కేటాయించారని చెప్పారు. తమ తాతలు, తండ్రులు, తాము ఈ స్థలంలో బట్టలు ఉతికి జీవనం గడుపుతున్నా మని వివరించారు. తమ పోరాటంతో సుమారు 30 గుంటల స్థలాన్ని తెలంగాణ రజక సంక్షేమ సంఘానికి కేటాయించగా దీనిలో కమ్యూనిటి హాల్ సైతం నిర్మించామన్నారు. అయితే గత కొద్ది రోజుల క్రితం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తమ స్థలంలో ప్రహరి గోడ నిర్మిస్తున్నారని, వెంటనే ఈ విషయమై తాము మల్కాజిగిరి మండల అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దీనికి స్పందించిన మండల తహసిల్దార్ సీతారాం ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఎస్ఐ శ్రీశైలం ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ నిర్మాణాలను తొలగించా రని చెప్పారు. ఈ స్థలాన్ని సంరక్షించి రజకుల సంక్షేమానికి ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెమళ్ల నాగరాజు మాట్లాడుతూ.. గత 50 సంవత్సరాలుగా రజక సోదరులు ఇక్కడ బట్టలు ఉతుకుతుండే వారని, ఇది దోభిఘాట్ స్థలమని చెప్పారు. ఈ సమస్యను తాను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకువెళ్లి,రజకులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, జైశ్రీరాం కిరణ్, శంకర్, కృష్ణ, ప్రవీణ్ కుమార్, రవి, యాదగిరి, భాస్కర్, భూపాల్, మహేష్, శశికుమార్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన వరి నాట్లు





ఎల్లారెడ్డి జూన్ - 18( ప్రజా జ్యోతి) మండల పరిధి పలు గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల్లో బోరునీటి సౌకర్యం ఉన్న రైతులు నాట్లు ప్రారంభించారు. తిమ్మాపూర్, తిమ్మారెడ్డి పాటు ఇతర గ్రామాల్లో నాట్లు వేసే పనుల్లో రైతులు నిమజ్ఞమై ఉన్నారు. మరి కొందరు పొలాలు దమ్ము చేసి వరి విత్తనాలు వెదజల్లే పద్ధతిని అవలంభిస్తున్నారు. కాల్వల్లోకి నీరు రావడంతో మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు.

## గుట్టుగా గుట్కా!

1) యదేచ్ఛగా విక్రయాలు
2) పట్టణాల నుంచి పల్లెలకు రవాణా
3) రూపాయలు లక్షల్లో వ్యాపారం
4) బానిస అవుతున్న యువత
5) పట్టించుకోని పోలీసు యంత్రాంగం




జూన్ 18 బిచ్కుంద ప్రజా జ్యోతి నిషేధిత గుట్కా విక్రయాలు బిచ్కుంద మండల కేంద్రంలో గుట్టుగా సాగుతున్నాయి. చాప కింద నీరులా ప్రజారోగ్యాన్ని గుట్కా మహమ్మారి పట్టిపీడిస్తోంది. యువత గుట్కాకు బానిసై క్యాన్సర్ బారిన పడి చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలను బ్యాన్ చేసిన కొందరు అక్రమార్కులు విక్రయాలు చేపడుతున్నారు పట్టణాల నుంచి మారుమూల పల్లెలకు గుట్కా ప్యాకెట్లను రవాణా చేస్తున్నారు. కిరాణా పాన్ డబ్బాలు లక్ష్యంగా విక్రయాలు చేపడుతున్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంతో పాటు మండలంలోని మారుమూల గ్రామాల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా గుట్కా వ్యాపారం కొనసాగుతోంది. ఈ దందాలో లక్షలు చేతులు మారుతున్నట్లు సమాచారం అధికారుల తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వ్యాపారులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు గుట్కా వ్యాపారుల నుంచి అధికారులకు నెలవారి మామూలు ముడుతుండడంతోనే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్యాన్ని హాని చేసే గుట్కా విక్రయాలపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గుట్కా పై నిషేధం విధించింది యువత మొదలుకొని వృద్ధుల వరకు గుట్కా తినడంతో క్యాన్సర్ తో పాటు వివిధ రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో గుట్కా పాన్ మసాలా పై ప్రభుత్వం కట్టడం చర్యలు చేపట్టింది కానీ కొంతమంది రాజకీయ పలుకుబడితో ఈ దందాలు సాగిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిషేధించినప్పటికిని కిరాణా పాన్ షాపుల్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు గుట్కా దందా బిచ్కుంద మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో ఈ దందాలోలక్షల్లో చేతులు మారుతున్నట్లు సమాచారం కొన్నేళ్లుగా ఇదంతా చేస్తున్న ముఠా సభ్యులు ప్రభుత్వం నిషేధం విధించిన అంత సులువుగా వదిలిపెట్టేలా కనిపించడం లేదు గుట్కా రవాణా పట్టణాలతోపాటు మారుమూల ప్రాంతాలకు చేరుకుంది ఇదంతా పోలీసుల అండదండలతోనే నడుస్తుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**గుట్కాకు బానిస అయిన యువత**

యువత గుట్కాకు బానిస అయిపోతున్నారు ఉదయం లేచిన దగ్గర్నుంచి పడుకునే వరకు నోట్లో గుట్కా పాన్ మసాలా లేకుండా ఉండలేకపోతున్నారు ప్రభుత్వం నిషేధించడంతో రూపాయలు 10 గుట్కాను 20 చొప్పున దుకాణాలు డబ్బాలలో గుట్టుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చాలామంది గుట్కా తినడంతో నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు ప్రభుత్వం బ్యాన్ చేసిన ఇప్పటికీ పలుచోట్ల కిరాణా షాపుల్లో లభిస్తుంది.

**నిఘా పెడితేనే అడ్డుకట్ట**

గుట్కా రవాణాపై నిఘా పెడితేనే అడ్డుకట్ట వేయచ్చని సాంకేతాలు వినిపిస్తున్నాయి గుట్కా రవాణా చేసే ముఠా కాలేజ్ బ్యాగుల్లో సరుకులు షాపులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం కర్ణాటక నుంచి జుక్కల్ నియోజకవర్గం మీదుగా బిచ్కుంద మండలం నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు గుట్టు చప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు కొంతమంది ముఠాగా ఏర్పడి ఈ దందల్లో లక్షలు చేతులు మారుతున్నట్లు వినికిడి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కా అమ్మకాలపై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం ప్రజాజ్యోతి :** అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరి పై ఉండాలని పాల్వంచ లక్ష్మి శేఖర్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 25 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ లక్ష్మి శేఖర్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్ ,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, సంజీవ్ రావు ,యాదగౌడ్, కిట్టు గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ప్రోగ్రామ్ లైవ్ టెలికాస్టింగ్




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 18** కృషి విజ్ఞాన కేంద్రం తునికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యొక్క 17 విడుదల యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డా.నల్కర్ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను,కె.వి.కె శాస్త్రవేత్త కె.వి.కి లో అందుబాటులో ఉన్న వివిధ ఉత్పత్తులు మరియు సేవల గురించి వివరించారు. మరియు సహజ వ్యవసాయం, కిసాన్ శరత్ పోర్టల్, అగ్రికల్చర్ డ్రోన్, బయోఫెర్టిలైజర్లు, సేంద్రీయ కూరగాయల ఉత్పత్తి ,కస్టమ్ నియామక కేంద్రం మరియు కెవికె ద్వారా స్థాపించబడిన రైతు ఉత్పత్తి సంస్థలు గురించి కూడా వివరించారు. మెదక్ జిల్లా రైతులు, రామానాయుడు కళాశాల విద్యార్థులు మరియు కె వి కె శాస్త్రవేత్తలు శ్రీకాంత్, రవి కుమార్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, భార్గవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణి



**అందోల్, జూన్18 (ప్రజాజ్యోతి):** మండలంలోని జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మరుపతి సుజిత్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో మంగలవారం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సుజిత్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు బడిలో చదువుకోవడానికి అవసరమైన బ్యాగులు, నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లు అందించడం జరిగిందని అన్నారు. పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో తనకు తోచిన సాయం చేసానని తెలిపారు. పిల్లలకు అవసరమైన సౌకర్యాలు అందజేస్తే ఉన్నతంగా చదువు కొనసాగిస్తారని, విద్యార్జనలో బాగా రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మ్యాదరి పాపయ్య, కౌశిక్, పవన్ ఆకుల గణేష్, ఆకుల నరేష్, మహేష్, ఆకుల జోగినాథ్, ఆకుల శివ, పులుగం సాయి, సాలె రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఎ నూతన్ కుమార్



**కంగ్టి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి లోని ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం ఏడిఎ నూతన్ కుమార్ తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి రైతులకు మోసం చేయకుండ నాణ్యమైన ఎరువులను విత్తనాలను అమ్మాలని ఒరిజినల్ బిల్లులు ఇవ్వాలని అన్నారు. సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాలనుండి వచ్చే విత్తనాలను రైతులు మోసపోకుండా వాటిని కొనుగోలు చేయవద్దని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ప్రవీన్ చారి ఉన్నారు.

## వినతిపత్రం అందజేత

**పాపన్నపేట,జూన్ 18(ప్రజాజ్యోతి):** ప్రభుత్వపాలన లో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం,కేసులు పెట్టడం సరికాదని భాజపా మండల అధ్యక్షుడు బి కొండా రాములు అన్నారు.మెదక్ లో ఇటీవల జరిగిన గోరక్షకుల పై దాడి,భాజపా నాయకుల అరెస్టుకు నిరసనగా మంగళవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో నాయకులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు.ఇందులో భాగంగా పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్,ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్,పాపన్నపేట పట్టణ అధ్యక్షుడు సుంకరికిష్టయ్య తదితరులు ఉన్నారు.



# రఘునందన్ సహించడు

- * హిందువులకో నీతి ముస్లింలకో నీతా...?
- * మెదక్ అల్లర్లలో నిర్లక్ష్యం వహించిన పోలీసులను అరెస్ట్ చేయాలి
- * ఎంపీ రఘునందన్ రావు డిమాండ్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** మెదక్ లో జరిగిన అల్లర్లలో బాధ్యత రహితంగా విధులు నిర్వహించిన పోలీస్ లను సస్పెండ్ చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. మెదక్ జైల్ లో ఉన్న బీజేపీ నేతలను మంగళవారం కలిసి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ మెదక్ లో జరిగిన అల్లర్ల విషయంలో తాము సంయమనం పాటించి సహకరిస్తే పోలీసుల తీరు సరిగ్గాలేదని మండిపడ్డారు. కేసు విచారణలో హిందూలకు ఒక నీతి, ముస్లింలకు ఒక నీతి అన్నట్టుగా ఉందని ఆరోపించారు. మహిళా ఏఎస్పైని బూతులు తిట్టినా ఎందుకు కేసునమోదు చేయలేదని ప్రశ్నించారు. చిన్న పిల్లలను ఆధార్ కార్డు తీసుకు రమ్మని పోలీస్ స్టేషన్ లకు పిలిపించి గంటల పాటు కూర్చోబెట్టి, వారి మొబైల్స్ ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పోలీసులు బయపెడితే భయపడే గడ్డ కాదని, నిజాం సర్కార్ ను కారం పొడి కొట్టిన తెలంగాణ గడ్డ అని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఉద్యమాలు చేసి ఇక్కడికి వచ్చామని, ఒక వర్గానికి కొమ్ముకాస్తే ఊరుకోమని అన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించాలని, కానీ ఏఎస్పై పట్ల బూతులు తిట్టినా వారి పై ఎందుకు కేసులు నమోదు చేయలేదో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ లో పింక్ యూనిఫాం వేసుకున్న వారు అతి ఉత్సాహం చూపి జైల్ లో ఊసలు లెక్కిస్తున్నారని అన్నారు. అది మెదక్ లో పునరావృతం కాకుండా చూడాలని హితవు చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరీఫ్‌ను ఆసుపత్రికి పోలీసులు వెళ్లి చూశారా.

మెదక్ లో ప్రభుత్వ ఆసుపత్రి లేవా.. ఉర్దూలో రాసిన పిటిషన్ ను పోలీసులు తెలుగులో తప్పుడు ఫిర్యాదుగా మార్చి రాస్తారా అని ప్రశ్నించారు. ఐజీ రంగనాథ్ గతంలో బీజేపీ పై అతిగా వ్యవహరించి సంగభంగం పొందాడని, ఇక్కడ అలా కాకుండా చూడాలని చెప్పారు. పోలీసులు కోరితే సంయమనం పాటించాలని, దీనితో అసమర్థతగా భావించవద్దని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్ ను డిశ్చార్జ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న 12 మందిని వదిలే వరకు ఎస్పీ కార్యాలయంలోనే ఉంటానని ఎంపీ అన్నారు.

# సామాజిక సేవలో టేక్మాల్ ప్రెస్ క్లబ్



**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే పాత్రికేయులు సామాజిక సేవాకార్యక్రమాలను చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి, పోగుల వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు టేక్మాల్ ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే ఐజేయూ) ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువులో రాణించేందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ చక్కని కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. సమాజ హితం కోసం ప్రజా సమస్యలపై నిరంతరం కలంతో, గళం ప్రశ్నించే పాత్రికేయులు భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రాథమిక స్థాయిలోని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆలోచించడం, ఆచరించడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని తెలిపారు. అలాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహకారాన్ని అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోయిని యాదయ్య, గౌరవ అధ్యక్షులు ఉప్పు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ, సీనియర్ పాత్రికేయులు బాగయ్య, సభ్యులు పవన్, శంకర్, వెంకట్, రాజు నాయక్, వినయ్, సుధాకర్, లింగం, రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాజిత్ పాషా, క్రిష్ణ, పీఆర్టీయూ మండల అధ్యక్షులు అమిరోద్దీన్, ఉపాధ్యాయులు రమేష్, పరశురాం, కల్యాణి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్**




**మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లాలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జూన్ 20 తారీకున ప్రారంభమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. మెదక్ జిల్లా కార్యాలయంలో మంగళవారం డిఎం& హెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు వివిధ మండల వైద్యాధికారులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జూన్ 20 తారీకున అన్ని అంగడివాడి కేంద్రాలలో మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కాలేజీలలో, మదర్సాలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు మొదలగు అన్ని విద్యాసంస్థలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పిల్లలందరికీ మాత్రలు వేయాలన్నారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర క్రషెడ్ , రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర క్రషెడ్ , మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఒక మాత్ర నమిలి చప్పరించాలి, మరియు జూన్ 27 రోజున మిగిలి పోయిన పిల్లలందరికీ ఎంఓపి -యుపి రౌండ్ రోజున ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీ రామ్, ప్రోగ్రాం ఆఫీసలు డాక్టర్ మాధురి, డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ అనిలా, డాక్టర్ నవీన్, సహా జిల్లా మలేరియా అధికారి విజయేందర్, డీపీహెచ్ ఎన్ ఓ శ్రీమతి లిల్లీ గ్రేస్ పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత కల్పించాలి




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలని, ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సింగిరెడ్డి నవీన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ ఆశలత గారు హాజరై మాట్లాడుతూ మహిళాలకు రక్షణ లేదు. అనేక చోట్ల అత్యాచారాలు జరుగుతుంటే వాటిని అరికటకుండ మరో వైపు భారత మాత ముద్దు బిడ్డలం అని చెప్పుకునే వారు మాతృమూర్తులను అగౌరవ పరచడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఇప్పటికయినా పటిష్టమైన చట్టాలు తెచ్చి కఠినంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఉత్పత్తి లో సగభాగంగా ఉన్న వాటలో సగభాగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వారికీ రక్షణ కరువయ్యిందని అన్నారు పని ప్రదేశాల్లో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలకు ఉందన్నారు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. అలా రక్షణ కల్పించినప్పుడు మాత్రమే స్త్రీలకి మనం ఇచ్చే గౌరవం అని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో లో జిల్లా కార్యదర్శి అత్తిని శారద జిల్లా కమిటీ సభ్యులు శోభ, శిరీష, మానస, శోభ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన దినేష్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ని బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ మం గళవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు.పూల బొకే అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు.

## నాయిబ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షునిగా కొత్వాల్ యాదనరేందర్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** నాయిబ్రాహ్మణ సేవాసంఘం సిద్దిపేట జిల్లా ఎన్నికలు మంగళవారం జిల్లా నిర్మాణ కమిటీ ఎలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా కొత్వాల్ యాద నరేందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్, కోశాధికారిగా కొండూరి రాజ్ కుమార్ ఎన్నికైనట్లు కమిటీ పెద్దలు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యాద నరేందర్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ సంక్షేమం కోసం గ్రామాల్లోని చిట్ట చివరి నాయి బ్రాహ్మణ కుటుంబాలకు సంక్షేమ ఫలాలను అందించే విధంగా ఈ నాయకత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా సింగిరాల కనకయ్య, సింగిరాల శ్రీనివాస్, కొత్వాల చంద్రం, జంపాల విజయ్ కుమార్, మొలంకల శ్రీనివాస్, కొండూరి అరవింద్ కుమార్, శ్రీరామ్ బాల నర్సయ్య, కొత్వాల్ కిషన్ సూరంపల్లి గౌతమ్, దుంపల బాలా పోచయ్య ఎన్నికల అధికారులుగా కొనసాగగ జిల్లాలోని మండలాల నాయిబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

## నేడే కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- * మంత్రి కొండ సురేఖ,
- * నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో




**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ,,,,, బుధవారం నాడు నర్సాపూర్ సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ, నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు,శివ్వంపేట మండలం లోని 24 గ్రామాల్లోని లబ్ధిదారులకు 97 చెక్కులు మంజూరు అయినాయని ఈ సందర్భంగా వారు తెలిపారు, మండలంలోని నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులను తీసుకొని 12 గంటలకు ఫంక్షన్ హాల్ లో ఉండాలని తెలిపారు,

## ఘనంగా శంకరన్న జన్మదిన వేడుకలు



**అందోల్ జూన్ 18 (ప్రజాజ్యోతి):** అందోల్-జోగిపేట మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ డాకూరి శివశంకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో మంగలవారం ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ శివశంకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు, కేకులు కట్ చేయించి పూలబొకేలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. తన జన్మదినోత్సవం అభిమాన ఆత్మీయుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందని, నాపై మీరు చూపిస్తున్న అభిమానం ఇలాగే కొనసాగాలని మీ అభిమానానికి సదా కృతజ్ఞుడనై ఉంటానని ఈసందర్బంగా వారు అన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు అభిమానులు, వివిధ సంఘాల వారు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులను వెంటనే విడుదల చేయాలి

* కె బ్రహ్మం.



**అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా కేంద్రంలో అల్లర్లకు కారకులైన వారిని విడిచిపెట్టి ఎటువంటి సంబంధంలేని బిజెపి మరియు విశ్వహిందూ పరిషత్ బీజేవైమ్, ఆర్ఎస్ఎస్ తదితర నాయకులను అరెస్టు చేసి రిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని బిజెపి జిల్లా నాయకులు కే బ్రహ్మం అన్నారు. దేశరత్తుగా బిజెపి మరియు ఇతర నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు. గోహత్య చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా అనవసరంగా బిజెపి, ఇతర హిందూ సంఘాలను టార్గెట్ చేయడం కరెక్ట్ కాదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గోహత్య నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల ప్రధాన కార్యదర్శి సాయిలు, శక్తి కేంద్ర ఇన్చార్జి సాయి, కార్యకర్తలు భీమ్ లాల్, ఆంజనేయులు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణంలో శ్రీ అన్నపూర్ణ దేవి సేవా పరపతి సంఘం ఆద్వర్యంలో శుద్ధ ద్వాదశి , మంగళ వారం రోజున స్థానిక చావడి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ ప్రతి నెల శుద్ధ ద్వాదశి రోజున అన్న ప్రసాద వితరణ జరుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పిన్న వీరమల్లయ్య, అయిత శ్రీనివాస్,ఉప్పల నాగరాజు,హన్మంతరావు, గందే నర్సింహులు, తెరాల ఆంజనేయులు,పిన్న మొగిలి, బాల్ నారాయణ, అయిత రవీందర్,మంచాల కొండయ్య, పాండు,వెంకటయ్య,నర్సయ్య పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ ద్వారా భాధితురాలికీ భీమా చెక్కు అందజేత**

**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్,హైదరాబాద్ జోన్ డిజీఎం నరేందర్**

దోమ జూన్ 18 (ప్రజా జ్యోతి) : ప్రతి వ్యక్తి జీవిత భీమా పాలసీ చేసుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ కొండంత అండాగా నిలుస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హైదరాబాద్ జోన్ డిజీఎం నరేందర్ అన్నారు. మంగళవారం దోమ



మండల కేంద్రానికి అనుసంధానమైన ఉదాన్ రావు పల్లి గ్రామానికి చెందిన జంగం పాపయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఇతనికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ పాలసీ ఉన్నందున నామిని అయిన భార్య జంగం భాగ్యమ్మకు 3,00,000 రూపాయల భీమా చెక్కును డీజీఎం నరేందర్ అందజేశారు.ఈ పాలసీని ప్రీమియం 30,000 రూపాయలతో తీసుకోవడం జరిగిందన్నారు.పాలసీ తీసుకున్న రెండు సంవత్సరాలలోపు ఈ మరణం జరిగిందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాస్,బ్రాంచ్ మేనేజర్ యం. సురేష్, డివో జంగయ్య, నారాయణ,ఏజెంట్ బాలమణి, భాగ్యలక్ష్మి,బిడిఎం ఆంజనేయులు, బ్రాంచ్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధ్యార్థుల కు నోట్ బుక్స్ పంపిణీ

దోమ జూన్ 18 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థులందరికీ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది.హెచ్ ఎం



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ , వర్క్ బుక్స్, యూనిఫామ్స్,స్కాలర్షిప్,మధ్యాహ్న భోజనం తో పాటు ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సదుపాయం,టాయిలెట్స్,ఎలక్ట్రికల్ వర్క్స్ మేజర్ మైనర్ రిపేర్స్ లు పూర్తి చేయడం జరిగింది. కావున విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది.విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలి. ప్రైవేటు పాఠశాలలో లక్షల పీజులు కట్టే బదులు ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా ఇస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది. కావున విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయు ని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామస్తులు

దోమ జూన్ 18 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని ఐనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ఎ.బాబు చందు ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన దోమ మండల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్




ముదిరాజ్.అనంతరం గోవర్దన్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాల నుండి అయినాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లేకపోవడం బాధాకరం అదేవిధంగా సబ్జెక్టు హిందీ ఉపాధ్యాయులు కూడా లేకపోవడం విద్యార్థులకు చాలా కొరత ఏర్పడింది.హిందీ ఉపాధ్యాయుని కూడా తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తామని మాట్లాడడం జరిగింది.తర్వాత హెచ్ ఎం బాబు చందు మాట్లాడుతూ ఈసారి ఐనాపూర్ పాఠశాల మండల్ లో మొదటి స్థానం గా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్,వెంకట్ రాముడు,రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

- **నేడు జరిగే పౌర సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
- **బిజెపి ఎన్నారై ఫారిన్ సెల్ కన్వీనర్ కొత్తపల్లి రామకృష్ణారెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం కొరకు " నిస్వార్థంగా " కష్టపడిన



వికారాబాద్ నియోజకవర్గంతో పాటు ధారూర్ మండల నాయకులకు కార్యకర్తలకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజానీకానికి బిజెపి ఫారిన్ సెల్ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి రామకృష్ణారెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. వ్యాపారంలో ఎన్నోపనులు పక్కన పెట్టి కష్టపడినందుకు గెలుపు గర్వంగా , సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా రానున్న రాజుల్లో పార్టీకి ఎన్నారైల అవసరం ఓటు ద్వారా కూడా ఉంది అనడానికి ఈ ఎలక్షన్ ఒక ఉదాహరణ అన్నారు. అదేవిధంగా తమ సొంత గ్రామం కేరెల్లిలో ,మండలంలో మొదటి సారి లీడ్ రావడం కూడ సంతోషాన్నించిందన్నారు. అదేవిధంగా డిల్లీ ప్రయాణం కోసం వెలుతూకూడా మార్గమద్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపే అవకాశం ఇచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా నేడు 19 న వికారాబాద్ లో జరిగే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పౌరసన్మాన కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలి

### ఏఎంఎఫ్ ట్రస్టీ, బాహుబలి నిర్మాత శోబు యార్లగడ్డ

### ముగిసిన ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం

శేరిలింగంపల్లి,జూన్18 (ప్రజాజ్యోతి): దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలని ఏఎంఎఫ్ ట్రస్టీ,బాహుబలి నిర్మాత, ఆర్కా మీడియా సీఈవో శోబు యార్లగడ్డ తెలిపారు.దివ్యాంగుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్),జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్‌వీ రంగారెడ్డి క్యాంపస్‌లో




నిర్వహిస్తున్న అతిపెద్ద పారాస్పోర్ట్స్ ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది.ఈ శిబిరం ఈనెల13న ప్రారంభమైన విషయం విదితమే. ఇది 8వ జాతీయ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు.జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్, సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు తమ పిల్లల అవసరాలు తీర్చేందుకు చేస్తున్న కృషి అద్భుతమన్నారు.ఈ పిల్లల పట్ల భక్తిని మెచ్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాల కృష్ణ మాట్లాడుతూ ఒక కల నిజమైందన్నారు.గత రెండున్నరేళ్లలో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో మా అనుబంధం ఒక నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుందని తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను 185 మందిని ఇక్కడకు తీసుకు వచ్చి ఎనిమిది రోజుల పాటు ఆతిథ్యం ఇవ్వగలిగామని చెప్పారు.పారా స్పోర్ట్స్‌లో ప్రతిభను గుర్తించి, మరింతగా సానా పెట్టి శిక్షణ ఇవ్వాలనేది మా గౌరవ కమిషనర్ కల అన్నారు.సమ్మిళిత విద్య ఎప్పటి నుంచో పాఠ్యాంశాల్లో అంతర్భాగంగా ఉందన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిజమైన మద్దతు నవోదయ విద్యాలయ సమితి వార్షికోత్సవంలో ఒక రూపాన్ని సంతరించుకుందన్నారు.ఆదిత్య మెహతా ఫౌండేషన్ నుంచి లభించిన మద్దతు, మార్గదర్శకత్వం అమూల్యమైనదని చెప్పారు. నైపుణ్యం, నిబద్ధత,అంకితభావంతోనే ఒక ఆకృతిని ఇవ్వగలిగామన్నారు.ఇక్కడికి వచ్చిన తర్వాత పరివర్తనలో మార్పు వచ్చిందన్నారు. ఇది రెండేళ్లుగా గమనిస్తూనే ఉన్నామన్నారు. అంతర్జాతీయ వేదికలపై దేశానికి ప్రాతినిధ్యం వహించిన పిల్లలు ఈ పిల్లలకు సరైన మద్దతు, మార్గదర్శకత్వం అందించాలన్నారు.

# క్రమశిక్షణ వృత్తిలో రాణించేందుకు దోహదపడింది

### లయన్స్ క్లబ్ కందుకూరు సభ్యుడు తాళ్ల అంజయ్య

మహేశ్వరం, జూన్ 18, (ప్రజా జ్యోతి ) లయన్స్ క్లబ్ కందుకూరు సభ్యుడు తాళ్ల అంజయ్య కందుకూరు మండల ఈనాడు రిపోర్టర్ గా 1996నుంచి 2008వరకు పనిచేశారు. ఈనాడు సంస్థల అధినేత స్వర్గీయ రామోజీరావు కు నివాళులర్పిస్తూ సామాజిక సేవా క్షేత్రంలో ఈనాడు సేవలను గుర్తుచేస్తూ ఆయన మాటల్లోనే పేర్చిన అక్షరాల కూర్పు."ఈనాడు ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిన కందుకూరు మండలం ఈనాడు దినపత్రిక చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను కందుకూరు మండల ప్రజలు నాయకులు సద్వినియోగం చేసుకున్నారు. ఈనాడు దినపత్రిక తో పాటు ఈటీవీ అందించిన స్ఫూర్తితో కందుకూరు మండలంలో జలయజ్ఞం పనులు రాష్ట్రస్థాయిలో మన్ననలు పొందాయని అందుకు



నిదర్శనం జలయజ్ఞం పనులు కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామం,ముచ్చర్ల గ్రామంలో ఈనాడు ఆధ్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమాలను పరిశీలించేందుకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండుసార్లు కందుకూరు మండలానికి రావటం జరిగింది. ఈనాడు జలయజ్ఞం సమన్వయ కర్త గా అప్పటి ఈనాడు రిపోర్టర్ నేను వ్యవహరించాను 2002నుంచి 2004వరకు మూడు సంవత్సరాల వ్యాధిలో కందుకూరు మండలంలో 62 సామాజిక సేవా కార్యక్రమాలను ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అందుకు గాను నన్ను (తాళ్ల అంజయ్య) ఈనాడు సంస్థ రాష్ట్రస్థాయిలో అవార్డు రివార్డులను అందజేసింది. అప్పట్లో హోం మంత్రి దేవేందర్ గౌడ్ గారిచే కూడా అవార్డుని అందుకున్నాను.ఈనాడులో పొందిన శిక్షణ అనుభవంతో అంచలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ లయన్స్ సేవా సామ్రాజ్యం 320ఏ జిల్లాలో క్యాబినెట్ అడిషనల్ సెక్రటరీగా,తెలంగాణ వినియోగదారుల ఫోరం మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ గా పనిచేస్తున్నాను. ఈనాడు చూపిన సేవా కార్యక్రమాలను జీవితాంతం చేయాలని ఆలోచించి కందుకూరు మండలంలో భావస్వారూప్యం గల మిత్రులతో కలిసి లయన్స్ క్లబ్ కందుకూర్ సంస్థ ఏర్పాటు చేసి గత 18 సంవత్సరాలుగా నిర్విరామంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ వెలకట్టలేని సంతృప్తిని మిత్రులతో పాటు పొందగలిగామని ఈనాడు చూపిన క్రమశిక్షణతో వ్యాపారంలో రాణిస్తున్నాను. దీంతో నేను సుస్థిరంగా స్థిరపడ్డాను అందుకు పరోక్షంగా ఈనాడు సంస్థలో పని చేసి నందుకు దొరికిన ఈ సువర్ణ అవకాశాన్ని నేను ఎప్పుడూ సమావేశాల్లో ప్రసంగిస్తూ ఈనాడు వల్లనే నా జీవితం బాగుపడిందని తాళ్ల అంజయ్య అన్నారు.

# నీట్ 2024 పరీక్ష రద్దు కోరుతూ విద్యార్థి సంఘాల స్టూడెంట్ మార్చ్

**నారాయణ గూడ నుంచి లిబర్టీ అంబేడ్కర్ విగ్రహం వరకు స్టూడెంట్ మార్చ్ చేపట్టిన విద్యార్థి సంఘాలు**

**నీట్ పరీక్ష లో జరిగిన తప్పిదం పై సిట్టింగ్ జడ్జి తో విచారణ చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**

కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీట్ పరీక్ష లో అవకతవకలు జరిగాయని మంగళవారం పలు విద్యార్థి సంఘాలు



నారాయణగూడ నుండి లిబర్టీ అంబేద్కర్ విగ్రహం వరకు స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. నీట్ పరీక్ష లో జరిగిన తప్పిదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి మోదీ క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. సుమారు 5 వేల మంది విద్యార్థులతో స్టూడెంట్ మార్చ్ పై నేటివరకు రోరు విప్పడం లేదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని విద్యార్థులు ఆగ్రహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మాట్లాడుతూ గ్రేస్ మార్కులు వచ్చిన వారికి తిరిగి పరీక్ష నిర్వహిస్తామని కేంద్ర, సుప్రీంకోర్టు కు తెలిపింది, ఇది సరైంది కాదని గతంలో జరిగిన పరీక్షను రద్దు చేసి తిరిగి మరోసారి పరీక్ష నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గ ప్రమాణ స్వీకార హడావిడిలో నీట్ ఫలితాలు విడుదల చేసిందని, 24 లక్షల మందికి పైగా వారి భవిష్యత్తు అంధకారంలో పడిందని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తెలంగాణ లోని కేంద్ర మంత్రులు దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే డిల్లీ లో ఆందోళన చేస్తామని, అన్ని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక గా ఏర్పడి ఈ ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ మా ఆందోళన కొనసాగుతదని, మరోసారి విద్యార్థి సంఘాల నాయకులు అందరం కూర్చుని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకత్వం, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ, పి డి ఎస్ యు నాయకులు విజయ్, ఆజాద్, పరశు రాం, నాగేశ్వరరావు, మహేష్, వి జె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్, పి వై సి నాయకులు రాజీవ్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు వాలి ఉల్లా ఖాద్రి, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్, వై జె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా....

### కార్మికునీ కుటుంబాన్ని ఆదుకున్న శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్...

కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా



చూసే బి.ఆర్.ఎస్.కె.వి రాష్ట్రకార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ మరోసారి ఓ కార్మిక కుటుంబానికి అండగా నిలిచారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ కలకల్ లో ఉన్న మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ (ఎం.పి.ఎల్) కంపెనీలో ఒరిస్సా బలాసూర్ కు చెందిన అజయ్ కుమార్ రావత్ ప్రమాదవశాత్తు మరణించాడు. కంపెనీ యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన రవిసింగ్ సదరు యాజమాన్యంతో మాట్లాడి అక్కడ జరగాల్సిన కార్యక్రమాలు జరిపించడంతోపాటు వారి కుటుంబానికి కంపెనీ యాజమాన్యం నుండి 7,50,000 లు వచ్చేలా చేశారు. రాష్ట్ర కార్మిక నాయకులు 7,50,000 చెక్కును వారి కార్యాలయంలో కార్మికుడి భార్య గీతాంజలి కి వారి కుటుంబ సభ్యులు సిద్దేశ్వర్, తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ కార్మికులకు ఎక్కడైనా ఎప్పుడైనా అండగా ఉంటానని, న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపయోగంలో లేని నవబుపేట్ ఆర్టీసీ బస్టాండ్ బాత్రూమ్స్.

- **బహిర్భూమి విషయంలో బాధపడుతున్న ప్రయాణికులు.**

నవాబుపేట్ జూన్ 17 ( ప్రజా జ్యోతి) ప్రభుత్వం స్త్రీలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించేందుకు ఉచిత సౌకర్యం కల్పించడం వల్ల అనేకులు బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవడం జరుగుతుంది. నవాబుపేట్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బస్సుల కోసం వేచి ఉన్న సమయం మూత్రశాలలకు వెళ్లాలన్న బహిర్భూమి వెళ్లాలన్న అనేక ఇబ్బందులు పడుతున్నామని





ప్రయాణికులు తెలిపారు. వర్షాకాలం రావడం వల్ల చుట్టుపక్కల గడ్డి మొలవడముతో విష సర్పాలు సంచరించే అవకాశం ఉందని బహిర్భూమి విషయంలో బయటికి వెళ్లాలంటే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ లో బాత్రూంలు నిర్మించిన అమలుచేసె విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఆరు బయటకు వెళ్లకూడదని ప్రభుత్వం స్వగృహాల యందు బాత్రూంలు నిర్మించుకోవాలని చెప్తుంటే ఈ బస్టాండ్లలో స్త్రీల కోసం పురుషుల కోసం బాత్రూంలో నిర్మించిన వాటిని అభివృద్ధిలో నడిపించడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారని అంటున్నారు. స్త్రీని మాతృమూర్తిగా భావించే మనదేశంలో మన మండలంలో బాత్రూం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు. పురుషులకు ఇబ్బందికరంగా లేకున్నా స్త్రీలకు చెప్పుకోలేని విధంగా సమస్యలతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బాత్రూంలను సరిచేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్మించిన బాత్రూంలను సరిచేసి ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నూతన ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభించిన ఎంపీపీ రవీందర్ గౌడ్

ప్రజాజ్యోతి/పటాన్ చెరు నర్సాపూర్ డిపోకు చెందిన నూతన బస్సు సర్వీసును మంగళవారం రోజు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఓట్ల గ్రామంలో



ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారు మూలా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వం లక్షమని తెలిపారు,ఉదయం 8 గంటలకు నర్సాపూర్ బస్ స్టాండ్ నుండి బస్ బయలుదేరి వయా రొయ్యపల్లి,జిన్నారం, ఊట్ల మీదుగా పటాన్ చెరు చేరుకుంటున్నదని తెలిపారు,చుట్టుపక్కల ప్రజలు ప్రైవేట్ వాహనాలను అనుసరించకుండా ఆర్టీసీ బస్సుల లో ప్రయాణించి ఆర్టీసీ ఆక్యుఫెన్సుని పెంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం వైస్ ఎంపీపీ గంగ రమేష్ ఊట్ల జింకల రవి,శ్రీకాంత్ రెడ్డి,పుట్టి భాస్కర్, నరేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాహిపాల్ రెడ్డి

ప్రజాజ్యోతి/పటాన్ చెరు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





తెలిపారు. పటాన్ చెరు మండలం ఘనాపూర్ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాశిరెడ్డి, విట్టల్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి): నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ సందీప్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంతన్ గౌరెల్లితో పాటు ఇతర వ్యవసాయ క్షేత్రాల పరిధిలోని 11 కెవి ఫీడర్లలో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనుండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిలిపివేయనున్న విద్యుత్ సరఫరాకు వినియోగదారులంతా సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## తులసమ్మ చెరువు మరమ్మతులు చేయాలి

దుమ్ముగూడెం,జూన్ 18, ప్రజా జ్యోతి.
దుమ్ముగూడెం మండలంలో నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల పాలూరుపేట గంగారం ప్రాంతంలో ఉన్న తులసమ్మ చెరువు 2013 సంవత్సరానికి ముందు నిర్మించిన ఈ చెరువు కింద 300 ఎకరాలకు పైగా వరి పంట సాగు అవుతుంది. చెరువు కట్ట మెయిన్ గేటు దొంగలు ఎత్తకపోవడం



పొలాల్లోకి నీళ్లు బారే కాలువలో పూడిక తీయకపోవడం వల్ల 10 సంవత్సరాలుగా పంట పొలాలకు సాగునీరు అందట్లేదని రైతులు మొత్తుకుంటున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చెరువును సందర్శించిన సిపిఐ ఎంఎల్ మాసులైన దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ.. రైతుల పంట పొలాలకు ఆధారంగా ఉన్న తులసమ్మ చెరువును మరమాతులు చేసి నూతన ప్రభుత్వం ఆదుకోవాలని కాలువ పూడిక తీయాలని పొలాల్లోకి నీళ్లు వదిలి కాలవ గేటు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు ముత్తయ్య ఈశ్వర్ సాగర్ ప్రసాదు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరిట లేఖ విదుదల చేసిన ఆజాద్..

భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి:
ఏడుగురాళ్లపల్లి తునికాకు కాంట్రాక్టర్ ను ప్రజలు క్షమించరు.ఏడుగురాళ్లపల్లి తునికాకు కాంట్రాక్టర్ పింగళి సంపత్ రెడ్డి ప్రజలను మోసం చేసినందుకే తునికాకు బోరాలను దగ్ధం చేశాం. మోడం కొట్టిన కూలీలకు కాంట్రాక్టర్ నేటికీ పూర్తిస్థాయిలో కూలి చెల్లించలేదు.అగ్రిమెంట్ ప్రకారం తునికాకు కూలీలకు



చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా ప్రజల సమక్షంలో జరిగిన తునికాకు ఒప్పందాలను ఉల్లంఘించి కూలీల దగ్గర నుంచి తక్కువ ధరలకు తురికాకు సేకరించేందుకు ప్రయత్నం చేశారు. కళ్ళేదారుల కమిషన్ తో పాటు ఇతర పనులకు కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు విషయంలో కూడా ఒప్పందాలను ఉల్లంఘించి తన ఇష్టారాజ్యంగా ఈ ప్రాంతంలో పనులు చేయించుకొని భారీ మొత్తంలో లాభాలను పొందాలని అత్యాశకు వెళ్లాడు.తనకున్న పలుకుబడిని ఉపయోగించుకొని ప్రభుత్వం, పోలీసుల అండదండలతో అమాయకులైన పేదలను వంచించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు. ఆదివాసీ మహిళలను శారీరకంగా లోబర్చుకునేందుకు ప్రయత్నాలు చేశాడు.కూలీలను డబ్బులు అడిగితే నోటికి వచ్చిన బూతులు తిట్టి భయపెట్టాలని చూశాడు.దీని పర్యవసరంగా ప్రజల అభిష్టం మేరకు కాంట్రాక్టర్ సేకరించిన తునికాకులను దగ్ధం చేయాల్సి వచ్చింది.భవిష్యత్తులో పింగళి సంపత్ రెడ్డి లాంటి కాంట్రాక్టర్లు ఏజెన్సీలో ఆకు సేకరణకు వస్తే ప్రజల చేత శిక్ష తప్పదు అని హెచ్చరిస్తున్నాం.అంటూ లేఖ తో ప్రధానంగా ప్రస్థావించిన మావోయిస్టు అగ్రనేత నేత ఆజాద్.

## నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయండి

సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి ఆర్. సి.
జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఈనెల 20వ తేదీన నిర్వహించడం




జరుగుతుందని మండల పరిషత్ అధికారి చిన్న నాగేశ్వరరావు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మండల వైద్యాధికారి డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వరకు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయటం జరుగుతుందని, మండలంలో 21300 మంది పిల్లలు ఉన్నారని ఈ కార్యక్రమాన్ని మండలాధికారులు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు కాలేజీలలో ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణ హెల్త్ సూపర్వైజర్ నరసింహారావు ఏ ఎన్ ఎం లు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు దాసరి శ్రీను నాగరాజు తదితరులు ఉన్నారు.

## టి యు డబ్ల్యూ జే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు.**

కారేపల్లి, జూన్ 18, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 19 ,20వ తేదీలలో జరిగే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు



పిలుపునిచ్చారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం ఆ సంఘం సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం బైపాస్ రోడ్డు సమీపంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ మహాసభల్లో జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేస్తారన్నారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు ఉద్యోగ భద్రత తదితర అంశాలపై తీర్మానాలు చేస్తారని తెలిపారు. అంతేకాకుండా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తారని, అందుకే మండలంలో ఉన్న యూనియన్ సభ్యులు అందరూ ఈ మహాసభలకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్ కుమార్, జంగా నరేష్, కేతిమళ్ళ సురేష్, బాణోత్ బాలు నాయక్, భయ్యా నాగేశ్వరరావు, బోడ అశోక్, ఆదెర్ల నాగరాజు, తోకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# " గోదారమ్మా త్వరగా వచ్చిపొమ్మా "

భద్రాచలం,జూన్ 18, ప్రజా జ్యోతి.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం నియోజకవర్గం లోని దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన అనేక

**తొలకరి చినుకులు పడ్డాయంటే చాలు రైతన్నలందరికీ ఉరకలేసి అరకలు కట్టేందుకు సన్నద్ధమవుతారు. చిరుజల్లులు పడ్డాయంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలందరూ ఆనందంగా వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతారు.కానీ దీనికి భిన్నంగా జరుగుతోంది భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న రైతన్నల పరిస్థితి.జూన్ మాసం వచ్చిందంటే చాలు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. తొలకరి పలకరించిన వ్యవసాయ పనులు ప్రారంభించక దిగాలుగా చూస్తూ " గోదారమ్మా త్వరగా వచ్చిపొమ్మా" అంటూ మొక్కులు మొక్కడమే ఇక్కడి అన్నదాతల వంతైంది.**

గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతాలుగా ఉన్నాయి..ఈ గ్రామాల్లో నివసించే ప్రజలందరూ వ్యవసాయ ఆధారిత కుటుంబాలు కావడంతో జూన్ మాసం వచ్చిందంటే వరి ,పత్తి, మినుములు, కందులు, పెసర్లు తదితర పంటలను పండించేందుకు సమాయత్తమవుతుంటారు..కానీ ప్రతి యాట విత్తనాలు నాటి, నారు చేతికి వచ్చే లోగా గోదావరి ప్రవాహం పెరిగి పంట పొలాలను ముంచేత్తుతూ, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.దీనితో వ్యవసాయ పనులను ప్రారంభించినప్పటికి గోదావరి ప్రవాహం పెరగకుండా నువ్వే కాపాడాలి దేవుడా.. అంటూ



దేవుడి మీద భారం వేసి బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుంది అంటున్నారు ఇక్కడి రైతులు.తెలంగాణకు సరిహద్దు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ - చత్తీస్గడ్ ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదైన ప్రతిసారి ఆ నీరంతా గోదావరి నదిలో కలిసి ప్రవాహం పెరుగుతూ ఉంటుంది.దీని వలన భద్రాచలంలో 50 అడుగుల వరకు గోదావరి ప్రవహిస్తే చాలు దుమ్ముగూడెం మండలానికి చెందిన తూరుబాక ,రేగుపల్లి, నర్సాపురం, లక్ష్మీనగరం, చిన్న బండి రేవు, పెద బండి రేవు, సీతానగరం లాంటి గ్రామాలలో వేసుకున్న పంటలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి రైతులు ప్రతి సంవత్సరం తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.దీని వలన పంట పొలాల్లో భూసారం తగ్గి, మరల భూసారాన్ని పెంచేందుకు పంట పొలాలకు వరదల వల్ల పట్టిన బురదని తొలగించి, సేంద్రియ ఎరువులను చల్లి, తిరిగి పనులు ప్రారంభించాలి అంటే పని భారమే కాకుండా, ఆర్థికంగా చితికి పోతున్నామని వాపోతున్న గోదావరి నది పరివాహక ప్రాంత రైతులు.
వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్న ఈ గ్రామాల రైతులకు ప్రతి సంవత్సరం గోదావరి వరదల రూపాన యమగండం పొంచి ఉండటంతో, ఇటు పొలం పనులు ప్రారంభించలేక అటు వ్యవసాయం



మానేయలేక ఏం చేయాలో పాలుపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రైతన్నలకు ప్రభుత్వం భరోసానిచ్చి, భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వరకు సుమారు 24 కిలోమీటర్ల మేరకు కరకట్టను పొడిగించినట్లయితే కొన్ని వేల వ్యవసాయ ఆధారిత కుటుంబాలను ఆదుకున్న వారు అవుతారు అని ఇక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి...

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యాసంస్థల సర్వే...

భద్రాచలం,జూన్ 18, ప్రజా జ్యోతి.
నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను పారంగా మారుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా పట్టణ కార్యదర్శులు భూపేందర్ సతీష్ బాబు డి సీతాలక్ష్మి లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య త్రివేణి శ్రీ విద్య విద్యాసంస్థలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ స్థాయి ఫీజులు వస్తువులు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చూసీచూరినట్టు యెహరిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉండగా అవేమీ ఇక్కడ అమలు జరగటం లేదని వేళలో ఫీజులు వస్తువులు చేస్తూ పుస్తకాల పేరుతో మరి ఇంతగా దోపిడీ చేసుకుంటున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్వహించే బస్సులు సైతం ఫిట్నెస్ లేకుండా కనీస భద్రత కూడా లేకుండా వస్తున్నారని ఆర్టిఏ అధికారులు విద్యాసంస్థల నిర్వహించే బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రతి విద్యా సంస్థ ముందు ఫీజుల పట్టికను ఉంచాలని అదేవిధంగా పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రణ చేపట్టాలని కనీస



చట్టాలను కూడా పాటించని విద్యాసంస్థలపై కఠినంగా వ్యవహరించకపోతే ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి రాధా కనక శ్రీ సిఐటియు నాయకులు సంతోష్ కుమార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకే సంక్షేమ పథకాలు... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**96 మందికి..96 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి ఆర్సి:
నిరుపేదలకే సంక్షేమ ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సత్తుపల్లి మండలానికి 96 మందికి 96 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నిరుపేదల ప్రభుత్వము అని ఇచ్చిన హామీల మేరకే సంక్షేమ పథకాలు





నిరుపేదలకు అందుతున్నాయని సత్తుపల్లిలో పట్టభద్రుల ఓట్లలో, ఎంపీ ఎలక్షన్లో ఉత్తమ మెజార్టీ సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మంచి సహాయ సహకారాలు అందించారన్నారు. మనకు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్కు లు వారి అండదండలు ఉన్నాయని సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపటం ఉండదని నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చేసేందుకు ఇంకా కృషి చేస్తానని, రాబోయే స్థానిక ఎంపీటీసీ, ఎంపీపీ ఎలక్షన్లో కూడా ఇదే మెజారిటీ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యోగేశ్వరరావు ఆర్ ఐ లు జానీ మియా నరేష్ ల తో పాటు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు గ్రాండ్ మౌలాలి కమల్ పాష దోమ ఆనంద్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి పింగళి సామేలు గఫార్ చల్లారి వెంకటేశ్వరరావు రమేష్ కంటే నాగలక్ష్మి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షలా మారుతున్న వైద్యం

### ఏరియా ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు పెంచాలి..
### పేదలకు మెరుగైన వైద్యం అందించాలి
### అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి..
### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు..

భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి.:
200 పడకల ఆసుపత్రిగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందినా కావలసిన వైద్యులు అందుబాటులో




లేకపోవడం, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం, సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్ష పండులా ఉన్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభమైనందున విష జ్వరాలు, అంటు వ్యాధులు,ప్రభలే అవకాశం ఉందని అందువల్ల ముందస్తుగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆయన అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక వైద్య పరికరాలు లేక నర్సింగ్ స్టాఫ్ లేకపోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం హాస్పిటల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను అర్హులైన పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శివర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి ,ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, జి లక్ష్మీకాంత్, ఎస్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 2025 నాటికి గ్రామా పంచాయతీలను టిబి రహితంగా మార్చుదాం

కల్లూరు జూన్ 18(ప్రజా జ్యోతి):
మేజర్ గ్రామపంచాయతీలో మంగళవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, కల్లూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో శాంతినగర్ లో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమానికి వచ్చిన వృద్ధులు,డయాబెటిక్, బిపి,వారి నుండి కళ్లె నమూనాలను సేకరించారు. శాంతినగర్ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ జి రామారావు,టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని,తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని, ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి,టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు.
టిబి వ్యాధి లక్షణాలు
1) రెండు వారాలపై బడి దగ్గు,
జ్వరం రావడం.
2)రాత్రి సమయంలో చెమటలు పట్టడం
3)ఆకలి లేకపోవడం
4)బరువు తగ్గడం



ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార పదార్థాల గురించి తెలియజేశారు.ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్,ఏఎన్ఎం రజినీ,ఆశా కార్యకర్త సమాధానం జములమ్మ,మైసమ్మ,వసంత గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

కారేపల్లి, జూన్ 18, ప్రజాజ్యోతి : మద్యం మత్తులో ఓ యువకుడు కలుపు మందు సేవించి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. మృతుడి నాయనమ్మ లావుడియా శాంతమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మేకల తండా గ్రామానికి చెందిన తన పెద్ద కుమారుడు వీరన్న కుమారుడైన ప్రకాష్ (18), తల్లి చిన్నతనంలోనే చనిపోవడం, తండ్రి ఏదో కారణాలవల్ల జైల్లో ఉండటంతో తన వద్దనే పెరుగుతున్నాడు. ఈ క్రమంలో ఐదు సంవత్సరాల క్రితం మద్యానికి బానిసైన ప్రకాష్ ఈనెల 1వ తేదీన రాత్రి ఒంటి గంట సమయంలో ఇంట్లోని కలుపు మందు సేవించాడు. ఈ విషయాన్ని మద్యం మత్తులో ఉండి తన రెండవ కుమారుడైన చందర్ కు ఫోన్ చేసి చెప్పాడు. విషయాన్ని చందర్ మాకు తెలపగా, అందరం కలిసి వెంటనే కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాం. అప్పటినుండి అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మద్యానికి బానిసై కలుపు మందు సేవించిన అతని మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని లావుడియా శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు.



## కృషి విజ్ఞాన కేంద్రం, వైరాలో పీఎం కిసాన్ 17వ విడత లైవ్ టెలిక్యాస్ట్

వైరా, జూన్ 18 ( ప్రజా జ్యోతి ):
కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా 17వ విడత రైతులకు అందించే పెట్టుబడి సాయం అర్హులైన ఒక్కో రైతు ఖాతాలోకి 2000 రూపాయలు జమ చేసే కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతులకు చూపించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా దేశంలో తొమ్మిది కోట్ల 26 లక్షల మంది లబ్ధిదారులకు 20 వేల కోట్లు రూపాయలు బదిలీ అవుతున్నవి. ఖమ్మం జిల్లాలో 1.70 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా వీరికి ఇప్పుడు రూపాయలు రెండువేల చూపున 34 కోట్లు జమ అవుతున్నాయి. ఈ కార్యక్రమంను సాయంత్రం 5 గంటలకు ప్రత్యక్షంగా ఖమ్మం జిల్లా రైతులు కృషి విజ్ఞాన కేంద్రం, వైరా నందు వీక్షించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా వ్యవసాయ



అధికారి ఎం. విజయనిర్మల పాల్గొని రైతులు పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొంది వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ పాల్గొని రైతులు ఆహార ధాన్యాలతో పాటు కూరగాయల సాగు మరియు ఇతర ఉద్యాన పంటలో వేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కార్యక్రమంలో వైరా వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకం, డైరీ కోళ్ల పెంపకం సమగ్రంగా సమీకృత వ్యవసాయం చేయాలని రైతులకు కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సలహా సెంబర్ రామ ప్రతాప్ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని కోరారు.కార్యక్రమంలో కృషిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం, వైరా కోఆర్డినేటర్ డాక్టర్. కె.రవి కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్. జెస్సీ సునీత. డబ్ల్యు,ఫనీ, కె.వి.కె సిబ్బంధి పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని లైవ్ టెలికాస్ట్ ని వీక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**– ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్**
**– సమస్యలపై శంఖారావం కార్యక్రమం ప్రారంభం**

జూబ్లీహిల్స్,జూన్18(ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యూసఫ్ గూడ, శ్రీనగర్ కాలనీ డివిజన్ లలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కమలపురి కాలనీ



సంక్షేమ సంఘంలో సమస్యలపైబిశంఖారావం కార్యక్రమాన్ని జివెచ్ఎంసి అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, జివెచ్ఎంసి అధికారులు, డిప్యూటీ కమీషనర్ ఇస్లావత్ నాయక్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్యామ్ కుమార్, ఏఈ ఎం భరత్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసిపి రాణి, సివిల్ సప్లై అంజద్, ఎలక్ట్రికల్ ఏఈ నరేందర్, సాంబశివ రావు, ఇతర జిహెచ్ఎంసి అధికారులు, కమలాపురి కాలనీ ప్రెసిడెంట్ గోకులే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

**మొదటిపేజీ తరువాయి..**

భాజపా? ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం



వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టీఏ(ఔ÷ం) ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## భార్య మృతి తట్టుకోలేక ఐపీఎస్ ఆత్మహత్య

అస్సాం,జూన్18: భార్య చనిపోవడంతో భర్త, ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని అస్సాం డీజీపీ జీపీ సింగ్ స్వయంగా ఎక్స్‌లో పోస్ట్ చేయడం ద్వారా ధృవీకరించారు. ఆయన తన పోస్ట్‌లో.. 'ఇది దురదృష్టకర సంఘటన. అస్సాం హెూం, పొలిటికల్ సెక్రటరీ శిలాదిత్య చెటియా ఈరోజు సాయంత్రం ప్రాణాలు తీసుకున్నారు. అతను 2009 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. చాలా కాలంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న తన భార్య మరణించిన నిమిషాల తర్వాత అతను ఈ చర్య తీసుకున్నాడు. ఈరోజు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు" అని తెలిపారు. ఈ ఘటనతో ఆ పోలీసు కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.మరోవైపు.. జార□ండ్‌లోని బొకారో జిల్లాలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) సిబ్బంది తన భార్య గొంతు కోసి తాను ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# నేటి నుండి టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు

**ప్రారంభించనున్న సమాచార శాఖా మంత్రి పొంగులేటి**

**ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,**

**అతిథిగా మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

**హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు**

ఖమ్మం ప్రతినిధి జూన్ 18 ప్రజా జ్యోతి
టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర తృతీయ మహాసభలు ఖమ్మం నగరంలోని ఉషా హరి కన్వెన్షన్‌లోని అమరజీవి అమర్‌నాథ్ ప్రాంగణం లో నేటి నుండి రెండు రోజుల పాటు అట్టహాసంగా జరుగనున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండే గాక దేశంలోని పలు రాష్ట్రాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు కానున్నారు. మంగళ వారం నాటికే తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ అధ్యక్షులు బల్విందర్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శులు వై.నరేంద్రారెడ్డి, సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ఖమ్మం చేరుకున్నారు.రాష్ట్ర మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఉదయం పది గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరుకానున్నారు. ఈ సభలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టియూడబ్ల్యూజె మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ప్రసంగించనున్నారు. గురువారం జరిగే ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆ సభలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారు. ఈ సభలో 12 తీర్మానాలను ఆమోదించనున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి ఏనుగు వెంకటేశ్వరరావు నేతృత్వంలోని కమిటీ ఘనంగా ఏర్పాట్లను పూర్తి చేసింది. వచ్చిన అతిథులకు




**– ఘనంగా ఏర్పాట్లు**

రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన సంఘం ఘనంగా ఏర్పాట్లు చేసింది. టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ఆధ్వర్యంలో సౌకర్యాలతో పాటు సభా నిర్వహణకు అవసరమైన సకల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం పూర్తి చేసింది. మహాసభల విజయవంతానికి 8 సబ్ కమిటీలు నిమగ్నమై పని చేస్తున్నాయి.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం మరో పోరాటానికి సిద్ధం కండి

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అల్లం నారాయణ మాట్లాడుతూ... టీజేఎఫ్ ఒక చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. గతంలో ప్రపంచంలోనే మరే దేశంలోనూ ఇలాంటి చరిత్ర నిర్మించబడలేదని అన్నారు. ఇప్పటివరకు జర్నలిస్టుల స్వేచ్ఛ అణచివేత నిర్బంధం హక్కుల సాధన కోసం జరిగిన జర్నలిస్టు ఉద్యమాల్ని చూశామనీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలోనే మరెక్కడ లేని విధంగా ఒక రాష్ట్ర ప్రజల అస్తిత్వం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర టీజేఎఫ్ జర్నలిస్టుల దేనని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చెర్మన్ అల్లం నారాయణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహెూన్నతంగా సాగించిన ఉద్యమం టీజేఎఫ్ జర్నలిస్టులకే దక్కుతుందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో చలన శీలంగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల మధ్య నిర్మించిన ఒక వీరోచిత పోరాట చరిత్ర టీజేఎఫ్ దేనని అన్నారు. మన జర్నలిస్టులు ఒక చరిత్ర నిర్మాతలని ఆయన అన్నారు. మన యూనియన్ వెనుక ఒక సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టుల ఉద్యమాల చరిత్రలో పదివేల మందితో ఒక మహాసభ నిర్వహించిన ఘనమైన చరిత్ర మనదేనన్నారు. సభలో పాల్గొన్న 10వేల మంది ప్రజలు కాదని కలం కార్మికులని అంతమంది జర్నలిస్టులతో పోరాడి నిర్మించిన యూనియన్ మనదేనన్నారు. ఢిల్లీలో 2వేల మందితో ధర్నా నిర్వహించి సరికొత్త జర్నలిస్టు ఉద్యమాలకు ఊపిరి ఊదామని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇంత పెద్ద విజయం సాధించిన యూనియన్ చరిత్ర వెనుక గ్రామీణ ప్రాంత విలేకరులదే ప్రధాన పాత్రని అన్నారు. ఒక వైపు తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడుతూనే మరోవైపు ప్రతిపక్ష పాత్ర పోషించామన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం రాష్ట్ర సాధనలో తమ పదవులకు రాజీనామా చేయని నాయకుల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించి వారిని పదవులకు రాజీనామా చేయించిన చరిత్ర కూడా మనదేనన్నారు. కడుపు కొట్టుకొని మన సమస్యలను వదిలి రాష్ట్ర సమస్యలపై పోరాడిన చరిత్ర ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ సంక్షేమ నిధి, అక్రిడిటేషన్లు ఈ నాలుగు అంశాలపై మరో చరిత్రకు, మరో పోరాటానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాను మీడియా అకాడమీ చెర్మన్‌గా ఉన్న సమయంలో 100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకున్నామని రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామని అన్నారు.



**ఖమ్మం జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై మరో ఉద్యమం**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా జీవో జారీ చేసి కేటాయించిన 26 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టులకు పంచేంతవరకు ఉద్యమించాల్సిందనని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చెర్మన్ అల్లం నారాయణ అన్నారు. రెండు రోజుల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి వినతి పత్రం ఇచ్చి జర్నలిస్టుల పక్షాన కృషిచేసిన ఖమ్మం జిల్లా టీఏడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రత్యేక చొరవను ఈ సందర్భంగా అల్లం నారాయణ కొనియాడారు.
యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు మాట్లాడుతూ... కేవలం సమావేశం ఉందని పిలుపునిచ్చిన 24 గంటల వ్యవధిలో ఇంతమంది జర్నలిస్టులను సమావేశపరిచిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులను కొనియాడారు. జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మారుతి సాగర్ రావు అన్నారు. ఇండ్ల స్థలాల సాధనకు రాష్ట్ర కమిటీ నుండి వచ్చి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఉద్యమంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అర్బన్ ఈ మూడు ప్రాంతాలలో ఇండ్ల స్థలాల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. జీవోలు ఇచ్చి స్థలాలు కేటాయించినా పంపిణీలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 16 వేల అక్రిడేషన్లు మాత్రమే ఉంటే తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ఏకంగా 23 వేల అక్రిడేషన్ కార్డులు సాధించుకున్నామని మారుతి సాగర్ రావు గుర్తు చేశారు. డెస్క్ జర్నలిస్టులకు తప్పకుండా అక్రిడిటేషన్‌లు ఉండాల్సిందేనన్నారు.
రాష్ట్ర నాయకులు రమణకుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ మీడియా అకాడమీ చెర్మన్‌గా అల్లం నారాయణ జర్నలిస్టు సంక్షేమం కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రభుత్వాలు ఏమైనా మీడియా అకాడమీ మాత్రం స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలని రమణ కుమార్ సూచించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమంలో అల్లం నారాయణ సారథ్యంలో సాధించిన విజయాలు అనిర్వచనీయమన్నారు. కోవిడ్ కష్టకాలంలో జర్నలిస్టులను ఆదుకున్న చరిత్ర మనదేనన్నారు. ఇటీవల కాలంలో ఆరు నెలల వ్యవధిలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అందాల్సిన లక్ష రూపాయల సహాయం, కుటుంబ సభ్యులకి అందాల్సిన పింఛన్ గురించి ఖమ్మంలో జరపనున్న మహాసభల సందర్భంగా ఆ యూనియన్ నాయకులు స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందని ఐజేయూ నాయకులను ఉద్దేశించి యోగానంద్ అన్నారు.
యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... ఖమ్మం నా సొంత జిల్లాగా భావిస్తాను అన్నారు. కొన్ని యూనియన్ల తప్పుడు వాగ్దానాలను జర్నలిస్టు మిత్రులు నమ్మవద్దన్నారు. ఇండ్ల స్థలాలు మినహా తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 ఏళ్ల కాలంలో మీడియా అకాడమీ చెర్మన్ అల్లం నారాయణ గారి సారథ్యంలో అన్ని సాధించుకున్న ఘనత మన యూనియన్ కే దక్కిందన్నారు. టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి పి గౌతమ్ నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులకు అందాల్సిన ఇంటి స్థలాలు అందకుండా పోయాయి అన్నారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు 23 ఎకరాలను, కొత్తగూడెం జిల్లాలో 17 ఎకరాలు కేటాయిస్తూ ఖమ్మం ఉమ్మడి జిల్లా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని క్యాబినెట్ ఆమోదం తెలిపినా.. జర్నలిస్టులకు అందకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం నగరంలో గత జనవరి 18న బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన హామీకి ఖమ్మం జిల్లా మంత్రి అజయ్ కుమార్, కలెక్టర్ విపి గౌతం తూట్లు పొడిచారన్నారు. యూనియన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజేఎఫ్ ద్వారానే సాధ్యమన్నారు. జర్నలిస్టుల కష్టకాలంలో అండగా నిలిచింది టీజేఎఫ్ యూనియన్ మాత్రమే అన్నారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. అనేక ఉద్యమాల ద్వారా జర్నలిస్టుల సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో టీజేఎఫ్ యూనియన్ ద్వారానే సాధ్యమైందన్నారు. ఖమ్మం జిల్లాలో యూనియన్ బలంగా పనిచేస్తుందన్నారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మాట్లాడుతూ.. కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

**రామోజీరావు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లకు నివాళులు**


ఖమ్మం డిపిఆర్‌సి భవనంలో మంగళవారం జరిగిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం భద్రాద్రి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో తొలిత ఇటీవల చనిపోయిన ఈనాడు సంస్థల అధినేత జర్నలిస్ట్ రామోజీరావు, భద్రాద్రి జిల్లా ఇల్లందుకు చెందిన జర్నలిస్ట్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మృతికి సమావేశం ఘనంగా నివాళులర్పించింది. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర బాధ్యులను ఖమ్మం భద్రాది జిల్లాల జర్నలిస్టు యూనియన్లు శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, లింగయ్య, శెట్టి రజనీకాంత్, ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా యూనియన్ నాయకులు వనం నాగయ్య, అమ్మా న్యూస్ బ్యూరో మందుల ఉపేందర్, మహిళా జర్నలిస్టు భారతి, పిన్ని సత్యనారాయణ, ఆర్‌టివి ఉదయ్, బీఆర్కే న్యూస్ శ్రీధర్ శర్మ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, అశోక్, కెరటం న్యూస్ శ్యామ్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, వివిధ పత్రికల జిల్లా బ్యూరోలు, స్టాఫర్లు, మండల, నియోజకవర్గ స్థాయి విలేకరులు పాల్గొన్నారు.



# 20వేల కోట్ల పిఎం కిసాన్ సమ్మాన్

**మొదటిపేజీ తరువాయి..**

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాస్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26




రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు.
సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

**ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంతో**

# 2,600కోట్ల నష్టం

**మొదటిపేజీ తరువాయి..**

మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో తొలుత వెయ్యి మెగావాట్ల సరఫరాకు ఒప్పందం జరిగితే అది సప్లయ్ కాలేదని, తర్వాత తెలుసుకొని మరో వెయ్యి మెగావాట్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తరువాత తెలుసుకొని రద్దు చేసుకోవాలని ప్రయత్నిస్తే కుదరలేదన్నారు. చత్తస్ గఢ్ ఒప్పందం రెగ్యులేటరీ కమిషన్ ఒప్పదం పొందలేదని చెప్పారు. ఇరు రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎంవోయూ చేసుకున్నాయని చెప్పారు. బీహెచ్ఈఎల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ లో 2013-2014 88శాతం ఉంటే తర్వాత జీరోకు పడిపోయిందని చెప్పారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి ప్లాంట్ తొమ్మిదేండ్లయినా పూర్తి కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీహెచ్ఈఎల్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని రుద్దిందని చెప్పారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావదని అన్నారు. గోదావరిలో ఫ్లడ్ ఎక్కువైతే పవర్ ఎ÷-లాంట్ పై ప్రభావం పడుతుందని చెప్పారు. సాంకేతిక పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా భద్రాద్రి పవర్ ఎ÷-లాంట్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ వల్ల రవాణా చార్జీల భారం పడుతుందని చెప్పారు. ఈ విషయాలన్నీ కమిషన్ కు వివరించినట్టు చెప్పారు. కేసీఆర్ చేసిన తప్పులను సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం ఆరోపించారు. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ లోని బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయానికి కోదండరాంతో పాటు విద్యుత్ శాఖ అధికారి రఘు వచ్చారు. వారిద్దరి నుంచి కమిషన్ వివరాలు అడిగి తెలుసుకుంది. ఛత్తీస్‌గఢ్ తో 2000 మెగావాట్లకు ఒప్పందం చేసుకుంటే 200 మెగావాట్లు కూడా రాలేదని కాంపిటేటివ్ బిడ్డింగ్ కు వెళ్లుంటే రేట్లు తగ్గేవని.. ఎంవోయూ ద్వారా ముందుకెళ్లారని ఇది అనుమానించదగ్గదేనని కోదండరాం కమిషన్‌కు తెలిపినట్లుగా తెలుస్తోంది. ఛత్తీస్ గఢ్ తో కరెంట్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లపై గతంలో అఫిడవిట్ వేశామని కోదండరాం మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన ఆధారాలను కమిషన్ ముందు ఉంచామన్నారు. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించాలన్నారు. అభివృద్ధి అంటే ఒకరిద్దరికి లాభం చేయడం కాదన్నారు. గత ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల ట్రాన్స్‌కో, జెన్‌కోలకు రూ.81 వేల కోట్ల అప్పులు అయ్యాయన్నారు. గత ఏడాది వరదలు వస్తే భద్రాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్తులో గోదావరి వద్ద నీటి మట్టం పెరిగితే భద్రాద్రి ఎ÷-లాంటును కాపాడుకోగలమా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల సాధారణ



ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఆ తప్పిదాలపై క్రిమినల్ చర్యలకు వెనుకాడవద్దని సూచించారు. అందరూ కూడా చట్టం ప్రకారమే నడుచుకోవాలని స్పష్టం చేశారు. మరోవైపు పవర్ కమిషన్ విచారకు సంబంధించి కేసీఆర్ పంపిన లేఖపై పవర్ కమిషన్ చైర్మ సమీక్ష చేపట్టారు. భద్రాద్రి యాదాద్రి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ అంశాల్లోని కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారన్న కమిషన్ కేసీఆర్ చెప్పిన విషయాలను నిపుణుల కమిటీతో చర్చిస్తారు. వాస్తవాలపై ప్రతినిధులని కూడా వివరాలు అడుగనున్న కమిషన్ నేడు చర్చ అనంతరం దాని అనుగుణంగానే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ కమిషన్ తీరుపై కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నారు. విచారణ అర్హత లేదంటున్నారు. అయితే జస్టిస్ నరసింహారెడ్డి మాత్రం ఎవరి అభిప్రాయాలు వారు చెప్పే అవకాశం ఉందన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967